వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
బుధవారం 29 మార్చి 2023

ఎన్‌హెచ్ అధికారులుతో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి సమీక్ష

రాయచోటి, మార్చి 28ప్రభాతవార్త: నియోజకవర్గ పరిధిలో జరుగుచున్న జాతీయ రహదారుల నిర్మాణాలపై ఎన్‌హెచ్ అధికారులుతో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి సమీక్షించారు. రాయచోటి-వేంపల్లె రహదారి నిర్మాణాలు, లక్కిరెడ్డిపల్లెలో జరుగుచున్న నిర్మాణాలు, రాయచోటి బైపాస్‌రోడ్డు, నాలుగు వరుసల రహదారి నిర్మాణాలపైన పట్టణంలోనూ, చిన్నమండెంలోని పెండింగ్ పనులుపైన ఆయన చర్చించారు. జాతీయ రహదారుల ఈఈ విజయభాస్కర్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మెన్ ఫయాజ్ బాషా, మాజీ ఎంపిపి పోలు సుబ్బారెడ్డి, మదనపల్లె పరిశీలకులు హబీబుల్లా ఖాన్, డిఈ సుదర్శన్‌రెడ్డి, ఏఈ రఘునాథ బాబు, ఏఆర్‌కె కనస్ట్రక్షన్స్ ప్రతినిధి బాలిరెడ్డి, వినీత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర రైల్వే మంత్రి అశ్వినివైష్ణవ్‌కు ఎంపి మిథున్‌రెడ్డి వినతి

రైల్వేమంత్రికి వినతిపత్రం ఇస్తున్న ఎంపి

మదనపల్లె, మార్చి 28 ప్రభాతవార్త : రాజంపేట రైల్వేకోడూరు, నందలూరు, పుల్లంపేట రైల్వేస్టేషన్‌లో పలు రైళ్ళను ఆపాలని కేంద్ర రైల్వే శాఖామంత్రి అశ్విని వైష్ణవ్‌కు రాజంపేట ఎంపి మిథున్‌రెడ్డి విన్నవించారు. గతంలో ఈ మార్గంలో ప్రయాణించే పలు రైళ్ళు అగేవని, ప్రస్తుతం పల్లె రైళ్ళు ఈ స్టేషన్‌లో ఆపకుండా వెళ్ళిపోతున్నట్లు పేర్కొన్నారు. దీని వల్ల ప్రయాణీకులు ఆవస్థలు పడుతున్నట్లు రైల్వే మంత్రి దృష్టికి తెచ్చారు. స్పందించిన రైల్వే మంత్రి ఈ నాలుగు స్టేషన్‌లో రైలు ఆగేలా విధంగా చర్యలు తీసుకొంటానని హామీ ఇచ్చారు.

జగనన్న ప్రభుత్వంలోనే మహిళా సాధికారతకు పెద్దపీట

జగనన్న ప్రభుత్వంలో సంక్షేమ పథకాల పండుగలే పండుగలు

నగర పరిధిలోని 3706 మంది లబ్ధిదారులలకు రూ.3,79,6100లు 3వ విడత వైఎస్ఆర్ ఆసర మంజూరు

ఉపముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ బాష

కడప, మార్చి 28 ప్రభాతవార్త : జగనన్న ప్రభుత్వంలోనే మహిళలకు పెద్ద పీట వేసి మహిళల సాధికారతకు అహర్నిశలు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎస్.బి అంజాద్ బాషా అన్నారు. మంగళవారం స్థానిక మరియాపురం చర్చి ఆవరణలో నగరపాలక సంస్థ, మెప్మా వారి ఆధ్వర్యంలో 3వ విడత వైయస్సార్ ఆసరాలి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి యస్.బి. అంజాద్ బాషా ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధి దృష్టిలో ఉంచుకొని పేద, నిరుపేదలకు "నవరత్నాలు" కార్యక్రమం ద్వారా అనేక సంక్షేమ పథకాలను అమలు చేయడం జరిగిందని అన్నారు. జగనన్న ప్రభుత్వం లోనే మహిళా ఆర్థిక స్వావలంబన సాధికారతకు పెద్ద పీట వేసి వైయస్సార్ ఆసరాలి పథకమని అన్నారు. దేశంలో ఎక్కడలేని విధంగా ఒక ప్రభుత్వ పథకాల క్యాలండర్ ను ఏర్పాటు చేసి సంక్షేమ పథకాలు అందిస్తున్న ప్రభుత్వం జగనన్న ప్రభుత్వం అన్నారు. మహిళల సమగ్ర అభివృద్ధి, ఆర్థిక సాధికారతలో భాగంగా ప్రభుత్వం నవరత్నాలలో భాగంగా "వైయస్సార్ ఆసరా" పేరుతో పథకాన్ని ప్రవేశపెట్టి బీసీ, ఎస్సీ, ఎస్ టి, మైనారిటీ వర్గాలకు చెందిన మహిళలకు ఆర్థిక సహాయం అందించడానికి ప్రత్యేక సంక్షేమ కార్యక్రమమే " వైయస్సార్ ఆసరా" అని అన్నారు. " వైయస్సార్ ఆసరా" మహిళా లబ్ధిదారులకు కుటుంబ స్థాయిలో మెరుగైన జీవనోపాదులను అందిపుచ్చుకునే విధంగా అవకాశాలను కల్పించడం, సంపద సృష్టి ఆదాయ అభివృద్ధి కార్యక్రమాల ద్వారా సుస్థిరమైన జీవనోపాధి కంటి కల్పించడమే లక్ష్యమన్నారు. జిల్లా మహిళలను ఆర్థికంగా ఎంతో బలోపేతం చేయడంతో పాటు వారిలో కొండంత ఆత్మస్థైర్యం నింపుతోంది అన్నారు. అందించే సహాయాన్ని ప్రతి ఒక్కరూ సమర్థవంతంగా తమ వ్యాపారానికి పెట్టుబడిగా వినియోగించు కోవాలన్నారు. మంచి ప్రభుత్వాన్ని, మంచి నాయకున్ని కొనసాగించాలని అన్నారు. వైఎస్ఆర్ ఆసరా 3వ విడత కార్యక్రమం: స్వయం సహాయక సంఘాలలో ఉన్న మనమహిళల ఆర్థిక ఇబ్బందులను ముఖ్యమంత్రి తన 3,648 కిలో మీటర్ల సుదీర్ఘమైన "పాదయాత్ర"లో కళ్ళారా చూసి, చలించి ఎన్నికల రోజు వరకూ అనగా తేది. 04.2019 నాటికి మన అక్క చెల్లెమ్మలకు ఉన్న పొదుపు సంఘాల బ్యాంకు ఋణాల మొత్తం సొమ్మును 4 దఫాలుగా నేరుగా మనసంఘం పొదుపుఖాతా ద్వారా అందిస్తారని తెలియచేయడం జరిగిందని, దీనిని ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న "నవరత్నాలు"లో కూడా చేర్చడం జరిగినది. అంతేకాకుండా 2016లో రద్దు అయిన సున్నా వడ్డీ పథకాన్ని మళ్ళీ పునరుజ్జీవింప చేస్తానని చెప్పడం జరిగిందన్నారు. అనంతరం మెప్మా పిడి రాం మోహన్ రెడ్డి, కార్పొరేటర్లు చల్లా రాజశేఖర్, షేక్ మహమ్మద్ షఫీ, నాయకులు నరపురెడ్డి సుబ్బారెడ్డి, బంగారు నాగయ్య యాదవ్, టి.వి.సుబ్బమ్మ, మరియలు ప్రసంగించారు. తదనంతరం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎస్.బి. అంజాద్ బాషా చేతులమీదుగా మెగా చెక్కును మహిళాల బ్లిదారులకు అందచేశారు. అలాగే గోడపత్రాన్ని, స్టిక్కర్ ను విడుదల చేసారు. ఈ కార్యక్రమంలో నైకాపా నాయకులు అప్జల్ ఖాన్, ఇతర కార్పొరేటర్లు, మహిళా నాయకురాళ్లు, కోఆప్షన్ సభ్యులు, కార్యకర్తలు, లబ్ది పొందిన మహిళలు, సి ఎం ఎం హరిప్రసాద్ రెడ్డి, టిఎంసి నాగేంద్ర, సివోలు తదితరులు పాల్గొన్నారు.

అన్నమయ్య జిల్లాను టిబి లేని జిల్లాగా తీర్చిదిద్దుదాం..

కలెక్టర్ గిరీష పిఎస్, జడ్పి ఛైర్మన్ అమర్నాథ్ రెడ్డి

రాజంపేట, మార్చి 28 ప్రభాతవార్త : అన్నమయ్య జిల్లాని టిబి లేని జిల్లాగా తీర్చిదిద్దుదామని రాజంపేటలో రోటరీ క్లబ్, అన్నమయ్య వారి ఆధ్వర్యంలో టీబీ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహార కిట్లను అందించే కార్యక్రమంలో పిలుపునిచ్చారు. ప్రధానమంత్రి ప్రారంభించిన టిబి ముక్త్ భారత్ - 2025 కార్యక్రమంలో భాగంగా మంగళవారం రాజంపేట లోని ప్రభుత్వ ఆసుపత్రిలో టీబీ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహార కిట్లను అందించే కార్యక్రమాన్ని రోటరీ క్లబ్ అన్నమయ్య వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ టీబీ వ్యాధి వస్తే ఇంట్లో వాళ్లు కూడా దూరం పెట్టే పరిస్థితి ఉందని వారిని దగ్గరకు రానివ్వరని, అటువంటి పరిస్థితిని రూపుమాపడానికి ప్రధానమంత్రి 2025 నాటికి టీబీ లేని భారతాన్ని నిర్మించడానికి టీబీ ముక్త్ భారత్ కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. ఇందులో భాగంగా టీబీ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారాన్ని ఇవ్వడం వారిని దత్తత తీసుకోవడం వంటి అనేక కార్యక్రమాలు ఉన్నాయన్నారు. రోటరీ క్లబ్ అన్నమయ్య వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం చాలా అభినందనీయం అన్నారు. అన్నమయ్య జిల్లాకు సంబంధించి ఇప్పటి వరకు దాదాపు 750 మంది టీబీ వ్యాధిగ్రస్తులకు పైగా దత్తత తీసుకోవడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా జిల్లా అధికారులందరూ కూడా కొంతమంది టిబి వ్యాధిగ్రస్తులను దత్తత తీసుకున్నారన్నారు. ఇదే విధంగా మరింతమంది ప్రజా ప్రతినిధులు, ఎన్జీవోలు, ప్రజలు ముందుకు వచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ విధంగా అందరి సహకారంతో అన్నమయ్య జిల్లా అని డీపీ లేని జిల్లాగా త్వరలోనే మనం తీర్చిదిద్దవచ్చని అన్నారు.రాజంపేట సబ్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ టిబి వ్యాధిగ్రస్తులను మిగిలిన వారి లాగానే ట్రీట్ చేయాలని, వారిని దూరం పెట్టవద్దని సూచించారు.ఉమ్మడి కడప జిల్లా జడ్పీ ఛైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ గతంలో టీబీ వస్తే మనిషి చనిపోయే పరిస్థితి ఉండేదని కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదని, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు చాలా చర్యలు తీసుకున్నాయన్నారు.

దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి స్ఫూర్తితో గౌరవనీయులైన ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డి వైద్యానికి ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారని, ఆరోగ్యశ్రీ లాంటి పథకాలను మెరుగుపరిచారని అన్నారు. టీబీ వ్యాధిగ్ర స్తులకు ఉపయోగకరమైన ఇలాంటి కార్యక్ర మాలను రాజంపేట డివిజన్లో మరెన్నో ప్రాంతాలలో చేపడుతామని ఆయన అన్నారు. అనంతరం లబ్ధిదారులందరికీ పౌష్టికాహార కిట్లను అందించారు. ఈ కార్యక్రమంలో రాజంపేటకు సంబంధించిన వివిధ ప్రజాప్రతినిధులు, డి ఎం హెచ్ ఓ కొండయ్య, ఆరోగ్య అధికారులు ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు

మహిళా పక్షపాతి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి

ఎమ్మెల్యే మేడా వెంకటమల్లికార్జునరెడ్డి

చెక్కులను పంపిణి చేస్తున్న ఎమ్మెల్యే మేడా

ఒంటిమిట్ట, మార్చి28, ప్రభాతవార్త: మహిళల పక్షపాతి మన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆని రాజంపేట ఎమ్మెల్యే మేడా వెంకట మల్లికార్జునరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక వెలుగు కార్యలయం వద్ద ఉమ్మడి జెడ్‌పి చైర్మన్ ఆకేపాటి ఆమర్‌నాద్‌రెడ్డితో కలిసి వైయస్సార్ ఆసరా మూడోవిడత వారోత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం ఆక్క చెల్లెమ్మలకు చేయుతగా వరుసగా మూడోఏడాది వైయస్సార్ ఆసరా ఆందించారన్నారు. దీంతో మహిళలకు స్వయం ఉపాధి కలుగుతుందన్నారు. ప్రభుత్వం మహిళా సాదికరాతకు కృషి చేస్తుందన్నారు. ఆసరా ద్వారా మహిళ సాదాకారత మరింత మెరుగుపడి గ్రామీణ, పట్టణ ప్రాంతాలలోని స్వయం సహాయక సంఘాలలోని పేద మహిళల ఆర్థిక పురోగతికి దోహద పడుతు ందన్నారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంద్వారా మహిళలు ఆర్థికంగా ఆభివృద్ధి చెంది వారి కుటుంబాలు ఆనందంగా ఉండాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి ఆసరా పథకం తీసుకుకావడం జరిగిందన్నారు.జెడ్‌పి చైర్మన్ ఆకేపాటి ఆమర్‌నాద్‌రెడ్డి మాట్లాడుతూ మహిళల ఆభివృద్ధికి ముఖ్యమంత్రి ఎనలేని కృషి చేస్తున్నరన్నారు. కావున ముఖ్యమ ంత్రికి మనం ఆందరం తోడుగా వుండాలాన్నరు.మండలంలోని 537 సంఘాలకు 4కోట్ల 79 లక్షల 83వేల 201 రూపాయల చెక్కును ఆందజేశారు. సిద్దవటం మండలంలోని 665 సంఘాలకు 6కోట్ల 17లక్షల 98వేల 327 రూపాయల చెక్కును ఆందజేశారు. ఆంతకుముం దుగా సియం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలెఎంపిపి గడ్డం జనార్ధన్‌రెడ్డి,రాష్ట్ర డైరక్టర్‌లు ఇరగం రెడ్డి సుబ్బారెడ్డి, ఆకేపాటి వేణుగోపాల్‌రెడ్డి, సిద్దవటం మార్కెట్ కమిటి చైర్మన్ ముమ్మడి శ్రీధర్‌రెడ్డి,సర్పంచ్‌లు లక్ష్మినారా యణరెడ్డి, శివనారాయణ, ఓబుల్‌రెడ్డి, మండల కన్వీనర్ గజ్జల శ్రీనివాసులరెడ్డి, జెడ్‌పి టిసి శ్రీకాంత్‌రెడ్డి,బ్యాంక్ శివారెడ్డి, గరుమెహన్‌రాజు,ప్రబాకర్‌రాజు , వెలు గు

పారిశుద్ధ్యంపై దృష్టి పెట్టండి

- మున్సిపల్ కమిషనర్‌గా గంగా ప్రసాద్

రాయచోటి, మార్చి 28ప్రభాతవార్త: జిల్లా కేంద్రంగా ఏర్పడిన రాయచోటి పట్టణంలో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రజారోగ్యం కాపాడడంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని కమిషనర్ శానిటేషన్ విభాగం అధికారులను ఆదేశించారు. ఉదయం 5 గంటలకు పారిశుద్ధ్య కార్మికుల హాజరును, మస్టర్ పుస్తకాలను పరిశీలించారు. కార్మిక యూనియన్ నాయకులు, కార్మికులతో వారి సమస్యలపై చర్చించారు. కార్మికుల సంక్షేమం కొరకు కృషి చేస్తారని భరోసా ఇచ్చారు. అనంతరం పట్టణ శివార్లలో శెట్టివాండ్లపల్లె రోడ్ నందు ఉన్న డంపింగ్‌యార్డును పరిశీలించారు. ప్రతిరోజు ఎన్ని ట్రిప్పుల వ్యర్థం, ట్రాక్టర్లు, ఆటోల ద్వారా వస్తుందని అడిగి తెలుసుకున్నారు. అనంతరం రిజిస్ట్రర్ పరిశీలించారు. ఆయన వెంటనే మున్సిపల్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మల్లికార్జున, ఇతర సిబ్బంది ఉన్నారు.

ప్రాధాన్యతా రంగాలు మరింత పటిష్టం కావాలి

ప్రైమరీ సెక్టార్ల అధికారులల సమీక్షా సమావేశంలో కలెక్టర్ విజయ్ రామరాజు ఆదేశాలు

కడప, మార్చి 28 ప్రభాతవార్త : ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా అన్ని ప్రాధాన్యతా రంగాలను మరింత పటిష్టం చేసి లక్ష్యాలను అధిగమించాలని కలెక్టర్ విజయ్ రామరాజు సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ లోని విసి హాలులో కలెక్టర్ వి.విజయ్ రామరాజు అధ్యక్షతన అన్ని రకాల ప్రాధాన్యతా రంగాలకు చెందిన జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా రంగాల్లో జిల్లాకు నిర్దేశించిన లక్ష్యాలు, పనుల పురోగతి, సాధించిన ప్రగతి తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ సంబందిత అధికారులతో సమీక్షించారు. వ్యవసాయ శాఖ పరిధిలో జిల్లాలో విస్తృత సాగుబడిని పెంచడంతో పాటు అధిక దిగుబడులను సాధించేలా యాజమాన్య పద్ధతులను రైతులు పాటించేలా అవగాహన పెంచాలన్నారు. ప్రతి రైతు కూడా సాగుచేసే పంటలకు ఈ-క్రాప్ బుకింగ్ తో పాటు.. ఈ.కేవైసి ప్రక్రియను పూర్తి చేయించాలన్నారు. ఇటీవల కురిసిన అకాల వర్షాల ధాటికి దెబ్బతిన్న వ్యవసాయ, ఉద్యాన పంటల నష్టాల అంచనాలను పారదర్శకంగా నివేదించాలన్నారు. ప్రతి గ్రామ సచివాలయ పరిధిలోని ఆర్బికేల ద్వారా.. వ్యవసాయ, ఉద్యాన రంగ సేవలను విస్తృతం చేయాలన్నారు. ఆర్బికేలలో సంబందిత సిబ్బంది హాజరు నమోదు, సిబ్బంది వేకంట్ పొజిషన్ ను ఎప్పటికప్పుడు తెలియజేయాలన్నారు. ఎపిఎంఐపి ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను సన్న చిన్నకారు రైతులకు అందేలా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో ఉద్యాన పంటల సాగుకు రైతులు అధికంగా మొగ్గు చూపుతున్నారని అందుకు అనుగుణంగా సంబందిత శాఖల అధికారులు పలు సూచనలు, సలహాలు అందించాలన్నారు. పశుసంవర్ధక శాఖను మరింత విస్తృతం చేస్తూ.. పాడి పరిశ్రమ, పౌల్ట్రీ, గొర్రెలు, మేకల పెంపకందార్లను ఆర్థికంగా ముందుకు నడిపే సహాయ సహకారాలు అందించాలని తెలిపారు. అంతేకాకుండా అన్ని పశు వైద్యశాలల్లో కనీస, మౌలిక వసతులు సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. మార్క్ ఫెడ్ ద్వారా రైతులకు సీజన్ల వారీగా అవసరమైన అన్ని రకాల ఎరువులను, పెస్టిసైడ్స్ ను అన్ని ఆర్బీకేల పరిధిలో అందుబాటులో ఉంచాలన్నారు. జిల్లాలో నూతనంగా నిర్మిస్తున్న రైతు బజార్ల నిర్మాణ పనులను, అలాగే మార్కెటింగ్ గిడ్డంగుల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబందిత అధికారులను ఆదేశించారు. రబీ పంటల ధాన్యాన్ని రైతుల వద్దనే నిల్వ లేకుండా గిడ్డంగుల్లో భద్రపరిచేలా మార్కెటింగ్ శాఖ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా పౌర సరఫరాల శాఖ ద్వారా జిల్లాలోని అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా సజావుగా, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా.. వరి, ఇతర రబీలో పండిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు సన్నద్ధం కావాలన్నారు. ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వాలు అమలు చేస్తున్న అన్ని రకాల సంక్షేమ పథకాలపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ బ్యాంకు అధికారులకు సూచించారు. ఈ విషయంలో లబ్దిదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా బ్యాంకు అధికారులు ప్రత్యేక ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు. ప్రభుత్వ పథకాల లక్ష్య సాధన కోసం.. సంబందిత బ్యాంకు కంట్రోలర్లు సంబందిత అధికారుల సమన్వయంతో చిత్తశుద్ధితో ముందుకు సాగాలన్నారు. జిల్లాలో ఔత్సహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించేలా బ్యాంకు అధికారులు కృషి చేయాలన్నారు. ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరికీ... ప్రోత్సాహకాన్ని అందిస్తూ... ఆయా రంగాల్లో నైపుణ్య శిక్షణతో పాటు, పెట్టుబడి మొత్తాన్ని అందించేందుకు సహకరించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి నాగేశ్వరరావు, ఏపీఎంఐపీ పీడి రవీంద్రారెడ్డి, డిసిఓ సుభాషిణి, హార్టికల్చర్, సిరికల్చర్, పశుసంవర్ధక శాఖ, ఫిషరీస్, మార్కెటింగ్, పరిశ్రమలు వివిధ ప్రాధాన్యత రంగాలకు చెందిన జిల్లా అధికారులు, బ్యాంకింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తగ్గుతున్న టమోటా ధరలు

ఆందోళనలో కరువు రైతులు

మదనపల్లె, మార్చి 28 ప్రభాతవార్త: టమోటా ధరలు గత వారంరోజులుగా తగుముఖం పడుతున్నాయి. మంగళవారం మదనపల్లె టమోటా మార్కెట్‌యారులో పదికేజీల టమోటా బాక్స్ గరిష్టంగా రూ.98నుంచి 104ల వరకు ధర పలికింది. కనిష్టంగా రెండవ రకం రూ.50నుంచి 74ల వరకు ధర పలికింది. మార్కెట్‌లో సాధారణ ధర కిలో రూ.5నుంచి 10ల వరకు ధర పలికింది. టమోటా దిగుబడి తక్కువుగా ఉన్నా ధరలు లేకపోవడం వల్ల కరువు రైతులు ఆందోళన చెందుతున్నారు. అప్పులు చేసి సాగుచేసిన టమోటాకు గిట్టుబాటు ధరలు లేకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఎకరాటమోటా సాగు చేయాలంటే రూ.లక్ష నుంచి 1.50లక్షల వరకు ఖర్చు అవుతుంది. ధరలు లేకపోవడం వల్ల రైతులు అపారంగా నష్టపోతున్నారు. ఇటీవల పడ్డ వడగండ్ల వర్షంతో కూడా పంటలు బాగా దెబ్బతిన్నాయి. బయట ప్రాంతాల్లో టమోటాకు డిమాండ్ లేకపోవడం వల్లే ధరలు తగ్గాయని వ్యాపారస్తులు చెబుతున్నారు. ప్రభుత్వం టమోటా రైతులకు గిట్టుబాటు ధర కల్పించి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

డ్రగ్స్ రహిత జిల్లాగా రూపొందించడమే లక్ష్యంగా పనిచేయాలి

మాదక ద్రవ్యాల నియంత్రణను పటిష్టంగా అమలు చేయాలి

కలెక్టర్ గిరీష పిఎస్. ఎస్పీ హర్షవర్ధన్ రాజు

రాయచోటి, మార్చి 28ప్రభాతవార్త: అన్నమయ్య జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా రూపొందించడంలో అధికారులు పోలీసు శాఖ సమన్వయంతో కృషి చేయాలని కలెక్టర్ గిరీష పి.ఎస్ తెలిపారు. మంగళవారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో "నేషనల్ నార్కోటిక్స్ కోఆర్డినేషన్" జిల్లాస్థాయి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. సమావేశం ప్రారంభంలో అజెండా అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు సమావేశంలో వివరించారు. ప్రధానంగా మాదకద్రవ్యాల నియంత్రణకు జిల్లాలో తీసుకోవాల్సిన అంశాలను ఎస్పీ వివరించారు. ఇందులో భాగంగా మాదక ద్రవ్యాల అక్రమ రవాణా గురించి సమాచార మార్పిడి. జిల్లాలో గసగసాల లేదా గంజాయి పంట అక్రమ సాగుపై పర్యవేక్షణ. క్రాస్-స్టేట్ చిక్కులను కలిగి ఉన్న కేసుల్లో దర్యాప్తు పురోగతిని పర్యవేక్షించడం. ముఖ్యంగా పాఠశాలలు మరియు కళాశాలల్లో మాదక ద్రవ్యాల దుర్వినియోగానికి వ్యతిరేకంగా అవగాహన కల్పించడం. ఎండిపిఎస్ చట్టం యొక్క నిబంధనలపై, మాదక ద్రవ్యాల హానికరమైన ప్రభావాలపై అక్రమ సాగుచే ప్రభావితమైన ప్రాంతంలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం. జిల్లాలో మాదక ద్రవ్యాల పంటల అక్రమ సాగుచే ప్రభావితమైన ప్రాంతాలలో ప్రత్యామ్నాయ అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయడం. మాదకద్రవ్యాలను గుర్తించే పరికరాల ఆవశ్యకతను అంచనా వేయడం మరియు వాటిని కోరుతూ ప్రతిపాదనలను సమర్పించడం. జిల్లాలో డ్రగ్ డి-అడిక్షన్, పునరావాస కేంద్రాల పర్యవేక్షణ చేయాల్సిన అవసరం ఉందని వివరించారు. నూతనంగా ఏర్పడిన అన్నమయ్య జిల్లాలో రాయచోటి, రాజంపేట, మదనపల్లి డివిజన్లో 2021 నుండి 2023 మార్చి వరకు మొత్తం 23 డ్రగ్ కేసులను రిజిస్టర్ చేసి 150.53 కిలోల గంజాయి పట్టుకున్నామని, 64 మంది నిందితులను గుర్తించామన్నారు. ఇందులో 24 మంది రిటైలర్లు, 27 మంది సెల్లర్స్, 13 మంది వినియోగదారులను గుర్తించి కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. మాదకద్రవ్యాలు అయిన గంజాయి, మార్ఫిన్, హెరాయిన్, కొకైన్, నల్లమందుల వినియోగం ఇటీవల కాలంలో పెరుగుతోందన్నారు. ఎవ్వరైనా మాదకద్రవ్యాల రవాణా, వినియోగం చేసినచో ఎన్డిపిఎస్ చట్టం ప్రకారం శిక్షార్హులవుతారని పేర్కొన్నారు. మాదక ద్రవ్యాల నియంత్రణకు ముఖ్యంగా యువతను దృష్టిలో ఉంచుకొని జిల్లాలోని కళాశాలలో పోలీస్ శాఖ ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఇప్పటివరకు 81 కళాశాలల్లో 117 అవగాహన కార్యక్రమాలు నిర్వహించామన్నారు. అలాగే బస్టాండ్లు రైల్వే స్టేషన్లు వివిధ కూడళ్లలో హెూర్డింగ్స్, ప్రచార పోస్టర్లు, కరపత్రాలు, పాంప్లెట్లు, సూచిక బోర్డులు ఏర్పాటు చేసినట్లు వివరించారు. అన్ని చెక్ పోస్టులలో నిఘా ఏర్పరచినట్లు పేర్కొన్నారు. ఎన్-ఈబి టోల్ ఫ్రీ నెంబర్లు ప్రచారం చేస్తున్నట్లు చెప్పారు. వివిధ అంశాలలో పోలీస్ శాఖ ద్వారా తీసుకుంటున్న చర్యలను వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... మాదకద్రవ్యాల అలవాటుకు ఎవరూ బానిసలు కారాదని ముఖ్యంగా యువత మేలుకోని భవితను మలచుకుని డ్రగ్స్ ను వదులుకోవాలని సూచించారు. వైద్య ఆరోగ్యం, రెవిన్యూ, విద్య, అటవీ, డ్రగ్ తదితర శాఖల అధికారులు అందరూ పోలీస్ శాఖతో సమన్వయం చేసుకొని మాదకద్రవ్యాల నియంత్రణకు కృషి చేయాలన్నారు. జిల్లాలోని రెవిన్యూ, మార్కెటింగ్, అటవీ, పోలీస్ అన్ని చెక్పోస్టులలో పటిష్ట నిఘా పెట్టాలని సూచించారు. డిగ్రీ, ఇంటర్మీడియట్ కాలేజీల ప్రిన్సిపాల్స్, ఎంఈఓలతో శిక్షణా అవగాహన కార్యక్రమాలు చేయాలని, అలాగే అందరూ వైద్యాధికారులు, ఏరియా హాస్పిటల్స్, సిహెచ్సిలలో ఎక్కడైనా మాదకద్రవ్యాల సేవించి ఎవరైనా వస్తే అలాంటి వారి వివరాలను పోలీస్ శాఖకు అందజేయాలని సూచించారు.

అలాగే వీఆర్ఏ వీఆర్ఓలకు గ్రామాలలో డ్రగ్స్ సేవిస్తున్న వారి వివరాలను తెలియజేసేలా తగు ఆదేశాలు జారీ చేయాలని ఆర్డీవోలకు సూచించారు. మాదకద్రవ్యాలకు సంబంధించి ఏదైనా సమాచారం ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 1908కు ఫోన్ చేసి చెప్పేలా ప్రజలలో అవగాహన కలిగించాలని సూచించారు. అనంతరం వివిధ అంశాలలో తగు సూచనలు జారీ చేశారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారీయా, డిఆర్ఓ సత్యనారాయణ, ఆర్డీవోలు మురళి, రంగస్వామి, డీఎస్పీలు సుధాకర్ రెడ్డి, శ్రీధర్, డిఎంహెచ్వో డాక్టర్ కొండయ్య, జిల్లా అటవీ అధికారి, డ్రగ్స్ అధికారి, వివిధ శాఖల అధికారులు పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

హార్సిలీహిల్స్‌లో ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి

నిబంధనలు తుంగలో తొక్కుతున్న ప్రైవేటు వ్యక్తులు

బి.కొత్తకోట, మార్చి 28, ప్రభాతవార్త: ప్రఖ్యాత పర్యాటక కేంద్రమైన హార్సిలీ హిల్స్‌లో ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడుతోంది. ప్రభుత్వ నిబంధనలు అన్ని తుంగలో తొక్కి ఇద్దరు, ముగ్గురు ప్రైవేటు వ్యక్తులు ప్రైవేటు హోటళ్లు, లాడ్జీలు నిర్వహిస్తూ రోజుకు లక్షల్లో ఏడాదికి కోట్లల్లో ఆదాయిన్ని కొల్లగొడుతున్నారు. ఇంత జరుగుతున్నా పర్యవేక్షించాల

సరస్వతీ పుత్రుడు పుట్టపర్తి నారాయణాచార్యులు

కలెక్టర్ విజయరామరాజు

కడప మార్చి 28, ప్రభాతవార్త

సరస్వతీ పుత్రుడు పుట్టపర్తి నారాయణాచార్యులని కలెక్టర్ వి. విజయ్ రామరాజు అన్నారు. మంగళవారం కలెక్టోరేట్ లోని స్పందన హాలులో పుట్టపర్తి నారాయణాచార్యుల జయంతి వేడుకలు జిల్లా కలెక్టర్ విజయ్ రామరాజు అధ్యక్షతన జరిగాయి. కార్యక్రమానికి డి ఆర్వో గంగాధర్ గౌడ్‌తో పాటు జిల్లా పర్యాటక అధికారి మల్లిఖార్జున హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మన దేశ చరిత్రలో రచనా రంగానికి ప్రపంచ గుర్తింపు పొందిన వారిలో పుట్టపర్తి నారాయణా చార్యులు ఒకరని, సాహిత్యపు విలువలను పెంచిన సరస్వతి పుత్రులన్నారు. ఆయన రచించిన శివతాండవం రచనకు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు లభించిందని అన్నారు. ఆధునికాంధ్ర సాహిత్యంలో అనితర సాధ్యమైన ప్రజ్ఞావంతులు పుట్టపర్తి నారాయణా చార్యులు అని అన్నారు. ఆంగ్లంలో లీన్స్ ఇన్ ద విండ్, ది హీరో మొదలైన ప్రఖ్యాతి చెందిన గ్రంధాలను రచించారన్నారు. పర్షియన్ భాషలో కూడా ఆయనకు చక్కని ప్రావీణ్యం ఉందని, అలాగే 14 భాషలు తెలిసిన బహుభాషా కోవిదులన్నారు. ఆయన పద్య కావ్యాలు, గేయ కావ్యాలు, ద్విపద కావ్యాలు, ఆంగ్ల కవిత్వం, విమర్శ గ్రంథాలు, సంస్కృత, తమిళ, మలయాళ, కన్నడ, హిందీ వంటి భాషల్లో 140 గ్రంధాలు రచించి సాహితీ రంగానికి ఎనలేని సేవ చేశారన్నారు. భారత ప్రభుత్వం ఆయన సేవలను గుర్తించి పద్మశ్రీ ఇచ్చి గౌరవించిందన్నారు. పుట్టపర్తి నారాయణాచార్యులు పాండిత్యంతో పాటు నాటక రంగంలో కూడా అరుదైన ప్రతిభను కనపరిచా రన్నారు. ఆయన బాల్యంలోనే భారత భాగవతాది గ్రంథాలను అభ్యసించడంతో పాటుగా సంగీత నాట్య శాస్త్రాలలో కూడా శిక్షణ తీసుకున్నారన్నారు. రంగస్థలంపై ఎన్నో ప్రదేశాలు తిరిగి నాట్య ప్రదర్శనలు ఇచ్చారన్నారు. కార్యక్రమమానికి ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి అనంతరం పుట్ట పర్తి నారాయణాచార్యుల చిత్ర పటానికి జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. కార్యక్రమంలో వ్యవసాయ జేడీ నాగేశ్వరరావు, ఎన్ఐసి విజయ్ కుమార్, సి.పి.ఓ వెంకట రావ్, కలెక్టరేట్ ఏ.ఓ విజయ్ కుమార్,జిల్లాకో అపరేటివ్ అధికారి సుభాషిణి, కలెక్టరేట్ లోని వివిధ శాఖలసూపరిడెంట్‌లు పాల్గొన్నారు.

కార్మిక సమస్యల కోసం పాటుపడతాం

కడప కార్పొరేషన్, మార్చి 28, ప్రభాతవార్త:

కార్మికుల సమస్యల కోసం నిరంతరం పాటుపడతామని వైఎస్ఆర్‌టీయూసీ జిల్లా అధ్యక్షులు మల్లూరి జాషువా, నగర అధ్యక్షులు ఏ1 అంబులెన్స్ నాగరాజు అన్నారు. వైఎస్ఆర్ టీయూసీ ఆవిర్భావం సందర్భంగా పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విలేకరులతో వారు మాట్లాడుతూ యూనియన్ బలోపేతానికి మరింత కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో వైఎస్ఆర్ టీయూసీ నాయకులు, కార్మికులు, వైకాపా నేతలు పాల్గొన్నారు.

అంబేద్కర్ జయంతి వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

కడప కార్పొరేషన్, మార్చి 28, ప్రభాతవార్త:

జైభీమ్ మాల మహాసేన అధ్యక్షులు పల్లెకొండు సంపత్ ప్రధాన కార్యదర్శి చైతన్య ఆధ్వర్యంలో ప్రపంచ మేధావి భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వారోత్సవాల పోస్టర్‌ను కడప నగర ప్రథమ పౌరులు మేయర్ కొత్తమద్ది సురేష్‌బాబు ఆవిష్కరించి మాట్లాడుతూ దేశానికి రాజ్యాంగాన్ని అందించిన డా.బీఆర్ అంబేద్కర్ జయంతి వారోత్సవాలు ఏప్రిల్ 1 నుంచి 14 వరకు నిర్వహిస్తారన్నారు. రాజ్యాంగంపై అవగాహన, వక్తృత్వ, వ్యాసరచన పోటీలు, పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం మంచి పరిణామమన్నారు. కార్యక్రమంలో జైభీమ్ మాల మహాసేన కార్య వర్గ సభ్యులు రత్నకుమారి, సీహెచ్ వినోద్, లావణ్య, వసంత్, సునీల్, శ్యాంసన్, శివ, చిన్ని పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

ముద్దనూరు మార్చి 27, ప్రభాతవార్త

ముద్దనూరు మాజీ మండ లాధ్యక్షుడు కేవీ మునిరాజు రెడ్డి ఇక్కడి లబ్ధిదారునికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు ను పంపిణీ చేశారు. ముద్దనూరు మండలం, ఉప్పలూరు గ్రామానికి చెందిన లబ్ధి దారునికి ఒక లక్ష 35వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ రకాల జబ్బులతో ఆసు పత్రిలో చేరి, వైద్యం చేయించుకోలేని నిరుపేదలను ఆదుకునేందుకు, వారి వైద్య ఖర్చులు నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కింద ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆర్థిక సహాయం చేస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు. జమ్మలమడుగు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి సహకారంతో ఇక్కడి లబ్ధిదారునికి ఆర్థిక సహాయం మంజూరు కావడం జరిగిందని వివరించారు. కార్యక్రమంలో ముద్దనూరు మండల వైఎస్ఆర్సిపి కన్వీనర్ శ్రీధర్ రెడ్డి, నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు గుర్రప్ప, మండల కో ఆప్షన్ సభ్యుడు ఖదీర్ భాష, విశ్వనాథరెడ్డి, బాల వీరయ్య పాల్గొన్నారు.

బీసీల సమస్యల పరిష్కారానికి ధర్నాను జయప్రదం చేయండి

- బీసీ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు అనిల్ కుమార్ రాజు

బద్వేలు అర్బన్, మార్చి 28 ప్రభాతవార్త :

ఏప్రిల్ 3వ తారీఖున ఢిల్లీలో జరగనున్న బీసీల ధర్నాను జయప్రదం చేయాలని బద్వేలు పట్టణంలోని నియోజకవర్గ జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షులు పి.అనిల్ కుమార్ రాజు అధ్యక్షతన జరిగిన సమావేశానికి హాజరైన రాష్ట్ర ప్రచార కార్యదర్శి బి.గురుమూర్తి, నియోజకవర్గ అధ్యక్షులు అనిల్ కుమార్ రాజు మాట్లాడుతూ జనాభాలో 50 శాతం ఉన్న బీసీలు కుల వృత్తుల ద్వారా సామాజిక సేవ చేస్తున్న దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు నిండినా నేటికీ బీసీలు అన్ని రంగాల్లో అత్యంత వెనుకబడి ఉన్నారన్నారు. ఆర్.కృష్ణయ్య ఉద్యమ ఫలితంగా బీసీలు సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థలలో కొంత మేర అభివృద్ధి చెందినా నేటి వరకూ పాలించిన కేంద్ర ప్రభుత్వాలు నియమించిన బీసి కమిషన్ రిపోర్టులను అమలుపరచకపోవడం బీసీల దురదృష్టకరం కాబట్టి ఏప్రిల్ 3న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద తల పెట్టిన ధర్నాలో బీసీలందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకట రమణ, నియోజకవర్గ కార్యదర్శి, ఉపాధ్యక్షులు రమణ, జయరాములు, పట్టణ అధ్యక్షులు బాల నరసింహులు, ముస్లీం మైనారిటీ నాయకులు షేక్ మహబూబ్ సాహెబ్, యాదవ సంఘం నాయకులు రాజశేఖర్, చంద్రశేఖర్, రజక సంఘం నాయకులు పుల్లయ్య, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభా వంతులకు అవార్డులు

కురబలకోట, మార్చి 28 ప్రభాతవార్త

మిట్స్ కళాశాలకు చెందిన అధ్యాపకులు విద్యార్థులకు మంగళవారం పరిశోదనా అవార్డుల కార్య క్రమాన్ని నిర్వహించారు. ఎంపిటిఈఎల్ ఆన్‌లైన్ పరీక్షల్లో ప్రతిభ కనపరచిన 98మంది అధ్యాపకులు విద్యార్థులకు నగదు అవార్డు, ప్రశంసాపత్రాలను అందజేసి నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. నగదు అవార్డు కింద రూ.98వేలను ఈసందర్భంగా పంపిణీ చేశారు. 98మంది టాపర్లకు ప్రో త్సాహకరంగా ఈ బహుమతులను ప్రదానం చేసినట్లు తెలిపారు. ప్రోత్సాహక బహుమతులను అందజేసినందకు కరస్పాండెంట్ ఎన్. విజయభాస్కర్‌చౌదరి, ఈడి కీర్తినాదేళ్ళకు అధ్యాపకులు, విద్యార్థులు కృత జ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్, వైస్‌ప్రిన్సిపాల్ రామనాథన్, అసోసియేట్ డీన్ తులసీరామ్‌నాయుడు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తహశీల్దార్ కార్యాలయంలో చలివేంద్రం ఏర్పాటు

రామసముద్రం, మార్చి 28 ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో మంగళవారం తహశీల్దార్ దైవరాజన్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ప్రజలు, కార్యాలయానికి వచ్చే అర్జీదారులు ఎండ వేడిమికి దాహర్తి తీర్చుటకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ చలివేంద్రంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిటి సుబ్బయ్య, సీనియర్ అసిస్టెంట్ రెడ్డెప్ప, ఏఎస్ఓ జగన్నాదం, మండల రీసర్వే డీటి ఈస్సాక్, కేసిపల్లి విఆర్ఏ మహమ్మద్‌రఫి పాల్గొన్నారు.

అంకురార్పణతో కోదండస్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

నేటి నుంచి ఏప్రిల్ 8వరకు ఘనంగా పూజలు

కురబలకోట, మార్చి 28 ప్రభాతవార్త:

మండల కేంద్రమైన కురబలకోటలో వెలసిన శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాలు నేటినుంచి ప్రారంభం అవుతా యని ఆలయ ధర్మకర్త కెబి.లక్ష్మన రావు తెలిపారు. నేడు అంకురార్పణతో బ్రహ్మో త్సవాలు ప్రారంభమై ఏప్రిల్ 8వతేదిన ముగుస్తాయని తెలిపారు. బుధవారం ధ్వజారోహణం, హనుమంతు వాహనం, 31న సింహవాహనం, ఏప్రిల్ 1న శేషవాహనం, 2న సూర్యప్రభ, 3న మోహిని ఉత్సవం, గజవాహనం, 4న కళ్యాణోత్సవం(గరుడోత్సవం), 5న బ్రహ్మరథోత్సవం (తేరు), 6న అశ్వవాహనం, 7న వసంతోత్సవం, హంసవాహనం, 8న క్షయనేత్సవంతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయని ఆయన తెలిపారు. ఈ బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాటు చేసినట్లు ధర్మకర్త తెలిపారు.

నేడు ముదివేడులో వేలంపాటలు

కురబలకోట, మార్చి 28 ప్రభాతవార్త :

మండలంలోని ముదివేడు గ్రామ పంచాయితీకి చెందిన వేలంపాటలు 2023-24 కు స్థానిక గ్రామ పంచాయితీ కార్యాలయంలో బుధవారం వేలంపాటలు నిర్వహిస్తున్నట్లు గ్రామ సెక్రటరీ రామప్పనాయుడు తెలిపారు. వారపు సంత వేలం వేయనున్నట్లు ఆయన తెలపారు. వేలం పాటదారులు ముందుగా డిపాజిట్ చెల్లించి వేలంపాటల్లో పాల్గొనాలని ఆయన తెలిపారు. స్థానిక సర్పంచ్ సెహనాజ్‌బేగం అధ్యక్షతన ఈ వేలం పాటలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

మదనపల్లెలో చీరల దొంగతనం

మదనపల్లెక్రైం, మార్చి 28 ప్రభాతవార్త:

మదనపల్లె పట్టణం నీరుగట్టువారిపల్లెలోని రాధాక్రిష్ణ సిల్క్ యజమాని ఉప్పు రామచంద్ర మంగళవారం రెండవ పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. తన షాపులో పనిచేసే సమీరాభాను, గాయత్రి, లక్ష్మి, పవిత్ర పనిచేసేవారన్నారు. నమ్మకంగా ఉంటూనే రూ.1.60లక్షలు విలువ చేసే చీరలు దొంగతనం చేశారని ఆరోపించారు. సిసి కెమరాల్లో పరిశీలించగా దొంగతనం జరిగినట్లు తేలిందన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కంపెనీ ఏర్పాటు పేరుతో మోసం

కళాశాల కరస్పాండెంట్‌ను మోసం చేసి రూ.1.07కోట్లు అపహరణ

మదనపల్లెక్రైం, మార్చి 28 ప్రభాతవార్త :

విదేశాల్లో కంపెనీ ఏర్పాటు పేరుతో ఓ ప్రైవేటు డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ నుంచి ఓ వ్యక్తి రూ.1.07కోట్లు నగదు కాజేసిన సంఘటనపై కేసు నమోదు చేసినట్లు ఒకటవ పట్టణ ఎస్ఐ హరిహరప్రసాద్ తెలిపారు. ఎస్ఐ కథనం మేరకు పట్టణంలోని ఎన్‌విఆర్ వీధికి చెందిన జావీద్ దాదాసాహెబ్ బి.కొత్తకోటలోని ఓ ప్రైవేటు డిగ్రీ కళాశాల నిర్వహిస్తున్నాడు.ఈ నేపథ్యంలో ఆయన మదనపల్లెలోని దక్షిణేపటకు చెందిన సివిల్ ఇంజనీరుగా చెప్పుకొంటు తిరగే ఇషాక్‌అహ్మద్ బాడిగార్డ్‌తో పరిచయం ఏర్పడింది. దీంతో వీరిద్దరూ కలసి దుబాయ్‌లో కంపెనీ ఏర్పాటు చేయాలని నిర్ణయించుకొన్నారు. ఇషాక్‌అహ్మద్ బాడిగార్డ్ ఏడాది క్రితం ఆయనను దుకాయ్ పంపాడు. అక్కడికి వెళ్ళిన ఇషాక్ అహ్మద్ కంపెనీ ఏర్పాటుకు డబ్బు పంఆలని కోరాడు. కంపెనీ ఏర్పాటుకు రిజిస్ట్రేషన్ పేరుతో విడతల వారీగా రూ.1.07కోట్లు ఆన్‌లైన్ ద్వారా ఖాతాకు వేయించుకొన్నాడు. గత ఆరు నెలలుగా అతను ఫోన్ తీయ్యకపోవడంతో అనుమానం వచ్చి విచారించిన జావిద్ బాబాసాహెబ్ తాను మోసపోయినట్లు గుర్తించి మంగళవారం తమకు ఫిర్యాదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. బాధితుని ఫిర్యాదు మేరకు ఇషాక్‌అహ్మద్ బాడిగార్డ్‌పై చీటింగ్ కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

ప్రజల సౌకర్యార్థం చలివేంద్రాలు

కలికిరి, మార్చి 28 ప్రభాతవార్తః

మండలంలోని మర్రికుంటపల్లె పంచాయతీలో ప్రజల దాహార్తి తీరే ందుకు ఎంపీడీఓ గంగయ్య ఆదేశాలు మేరకు మంగళవారం మర్రికుంటపల్లె పంచాయతీ గజ్జలవాండ్లపల్లె వద్ద స్థానిక పంచాయతీ కార్యదర్శి తిమ్మారెడ్డితో కలిసి చలివేంద్రం ప్రారంభించినట్లు సర్పంచి రెడ్డిరామ్ తెలిపారు. ఈకార్యక్రమంలో ఈవో ఆర్డీ అబ్దుల్ కలాం ఆజాద్, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

తెదేపా ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

రాష్ట్ర తెదేపా మైనారిటీ కార్యదర్శి హనీఫ్

కలికిరి, మార్చి 28 ప్రభాతవార్తః

మండలంలో బుధవారం జరుగనున్న తెదేపా 42వ ఆవిర్భావ దినోత్సవాన్ని తెదేపా నాయకులు కార్యకర్తలు విజయవంతం చేయాలని రాష్ట్ర తెదేపా మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎంఐ హనీఫ్ తెదేపా సీనిరయన్ నాయకులు కె.సహదేవరెడ్డి, పులి సత్యనారాయణరెడ్డిలు తెలిపారు. ఈ కార్యక్రమం పీలేరు నియోజకవర్గం తెదేపా ఇన్‌చార్జి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి ఆదేశాలు మేరకు నిర్వహించనున్నట్లు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు రాం ప్రసాద్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, వై.ఆదినారాయణరెడ్డి పలువురు తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎంపీ నిధులతో బోరు డ్రిల్లింగ్

కలికిరి,మార్చి 28 ప్రభాతవార్తః



కలికిరి-కలకడ రోడ్డుమార్గంలోని పాలెం కురవపల్లె వద్ద రాజంపేట ఎంపీ వెంకటమిథున్‌రెడ్డి ఈద్గా స్థలంకు తమ సొంతనిధులు మంజూరు చేయడం జరి గింది. ఈ నిధులు మంజూరు చేయడంలో కలికిరి ఎంపీపీ నూర్జహాన్ తనయుడు కలికిరి మండలం వైసీపీ మైనారిటీ యువనాయుడు వేంపల్లె బావాజీ కషిచేశారు. మంగళవారం ఆస్థలంలో కొత్తబోరు డ్రిల్లింగ్ చేయుటకు ముస్లీం మత పెద్దలతో కలిసి ప్రార్థనలు చేశారు. అనంతరం బోరు డ్రిల్లింగ్ చేయడం జరిగింది. కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి ఆఘమొహిద్దీన్, ముస్లీం మతపెద్దలు షపీ, కరీముల్లా, కేజీఎన్, హజరత్ అలీ, వేంపల్లె ఫయాజ్ పలువురు పాల్గొన్నారు.

గిరిజనుడి ఇంటి స్థలం కబ్జా

కేవి.పల్లె, మార్చి 28 ప్రభాతవార్తః

కేవి.పల్లెకు చెందిన పేద గిరిజనుడు భాస్కర్ ఇంటి స్థలాన్ని అగ్రవర్ణాల వారు కబ్జా చేశారని గిరిజన సంఘ నాయకులు శ్రీనివాసులు హరినాథ ఆరోపించారు. కేవి.పల్లెలో భాస్కర్‌కు చెందిన ఇంటి స్థలం ఉంది దానిని అదేపల్లెకుచెందిన రాజారెడ్డి, రెడ్డెప్పరెడ్డి మహేష్‌రెడ్డి దౌర్జన్యంగా ఆ క్రమించారని తెలిపారు. గతంలో పలుమార్లు అధికారులకు తెలిపినా పట్టించుకోలేదని వారు ఆరోపించారు. ఇటీవల వారిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదుచేసినా ఇంతవరకు అరెస్టుచేయలేదని అన్నారు.

దినసరి, వారపు సంతలో గేటు ఉచితం

చిరువ్యాపారులలో వెల్లువెత్తుతున్న ఆనందం

పీలేరు, మార్చి 28 ప్రభాతవార్తః

రాజంపేట పార్లమెంటు నియోజకవర్గం సభ్యులు పెద్దిరెడ్డి వెంకట మిధున్ రెడ్డి పీలేరు ప్రజల గుండెచప్పుడని పంచా యతీ సర్పంచి డాక్టర్ హబీబ్ బాషా, ఎంపీ పీఆర్ఓ ఉదయ్ తెలిపారు. మంగళవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఎంపీతో పాటు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి , ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి నిరంతరం పీలేరు ప్రజల అభివద్ధిని సంక్షేమాన్ని ఆకాంక్షిస్తారని అన్నారు. అందుకోసం పంచాయతీకి వారపు సంత, దినసరి కూరగాయల మార్కెట్, ప్రయివేటు బస్టాండ్, జంతు వధశాలకు నిర్వహించే వేలం పాటల ద్వారా రూ.24.73 లక్షలు ఆదాయం వచ్చేదని, రైతులు, చిరు వ్యాపారులను ఆదుకోవడమే లక్ష్యంగా ఎంపీ ఆనిధులను తానే సమకూరుస్తానని హామీ ఇచ్చా రన్నారు. దీంతో చిరు వ్యాపారులు, రైతులకు గేటు వసూలు బెడద తప్పిందని పేర్కొనా న్నారు.

కరాటే బెల్టు టెస్టులో ప్రతిభ చాటిన శ్రీభువన విద్యార్థులు

పీలేరు, మార్చి 28ప్రభాతవార్తః

హైదరాబాదుకు చెందిన జెకెడి కుంగ్ ఫూ మార్షల్ ఆర్ట్సు అండ్ స్టోర్సు యూత్ అసోసియేషన్ నిర్వహించిన బెల్టుటెస్టులో పీలేరు శ్రీభువన విద్యాలయం విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారు. ఆన్‌లైన్ ద్వారా చీఫ్ ఎగ్జామినర్ సయ్యద్ ఇస్మాయిల్ ఖాద్రి విద్యార్తులకు కరాటే మాస్టర్ దాము పర్యవేక్షణలో మంగళవారం స్థానిక శ్రీభువన విద్యాలయంలో బెల్టు టెస్టు నిర్వహించారు. ఈసందర్భంగా 34 మంది విద్యార్తులు ఎల్లో బెల్టు, ఆరెంజ్ బెల్టు చరణ్‌కుమార్ రెడ్డి, దీపక్‌ఆచారి అనే విద్యార్థులు బ్రౌన్‌బెల్టు లు సాధించారు. ఈసందర్భంగా శ్రీభువన విద్యాలయం కరెస్పాండెంట్ ఉమా రమాదేవి , ప్రిన్సిపాల గజలక్ష్మీలు మాట్లాడుతూ పిల్లలకు విద్యతో పాటు విజ్ఞానం ఏకాగ్రతను అలవరచడంతో పాటు వారిలో మానసిక స్థైర్యాన్ని నింపి వారి ఆత్మ రక్షణకు ఉపయోగపడే విధంగా మార్షల్ ఆర్ట్సులో శిక్షణ ఇప్పించడం జరుగుతుందన్నారు. తమ విద్యాసంస్థ లో చదువుకునే విద్యార్తులకు విజ్ఞానంతోపాటు భవిష్యత్తుకు ఉపయోగపడే పలు రకాల నైపుణ్యాలలో శిక్షణ ఇప్పించి వారి అభివద్ధికి తోడ్పతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో కరాటే మాస్టర్ దాము విద్యాసంస్థ ఉపాధ్యాయులు విద్యార్తులు పాల్గొన్నారు.

కులం పేరుతో దూషించిన ఉపాధ్యాయునిపై చర్యలు తీసుకోవాలి

కేవి.పల్లె, మార్చి 28 ప్రభాతవార్తః

కెవి.పల్లె మండలం గ్యారంపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయులు విద్యార్థులను కులం పేరుతో దూషిస్తూ మానసిక ఆవేదనకు గురి చేస్తున్న వైనాన్ని ఎమ్మార్పీయస్, ఎమ్మెస్పీ, ఎన్ఎస్‌యుఐ, సీపీఐ, డీబీఎస్ఎఫ్ దళిత సంఘాల పాఠశాలవద్ద ఆందోళన చేపట్టారు. ఈసందర్భంగా ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు అమతతేజ ఎమ్మార్పీయస్ ఉమ్మతి చిత్తూరు జిల్లా కన్వీనర్ రామకష్ణ మాదిగ, జిల్లా అధ్యక్షులు వెంకటేష్, భాను ప్రకాష్‌లు సంయుక్తంగా మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశంలో 78 సంవత్సరాలు కావస్తున్నా ఇంకా పాఠశాల తరగతి గదిలో అంటరానితనం, కుల వివక్ష రూపుమాయ లేదని, సమాజంలోని అందరూ సమానమని నైతిక విలువలతో ఉన్నత విద్యా బోధన చేయాల్సిన ఉపాధ్యాయులు విద్యార్తులను కులం పేరుతో దూషించడంపై ఉపాధ్యాయుని విచారణ చేసి ఎస్సీ ఎస్సీ అ ట్రాసిటీ కేసు నమోదుచేసి తగు చర్యలు తీసుకోవాలని డిమాండు చేశారు.

రాగిజావా పంపిణీలో సర్పంచ్

సుండుపల్లి, మార్చి 28ప్రభాతవార్త:

మండలంలోని చిన్నగొళ్లపల్లె గ్రామ పంచాయతీ నందు నూతనంగా రాగిజావా కార్యక్రమంలో సర్పంచ్ జయచంద్ర పాల్గొని విద్యార్థులకు రాగిజావా అందజేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పాఠశాలల్లో చదివే నిరుపేద పిల్లలకు పౌష్టికాహారంతో పాటు పేదరికంకు విద్య, ఆహారం అడ్డుకాకూడదనే దృఢ సంకల్పంతో పేదబిడ్డలే తమ పిల్లలుగా భావించిన ఘనత మన ముఖ్యమంత్రిదని, భావితరాలకు భవిష్యత్‌కు ఇప్పటి నుండే పునాదులు వేస్తూ ఇలాంటి పౌష్టికా హారం ఇస్తూ పిల్ల జీవన ప్రమాణాలను పెంచుతూ మెరుగైన విద్య, వైద్యం అందిజేస్తామని ముఖ్యమంత్రి ఆశయాల కోసం ఎల్లవేళలా చేతోడుగా ఉంటామని సర్పంచ్ తెలిపారు. పంచాయతీలో చిన్నగొళ్లపల్లె, అన్నదానంవాండ్లపల్లె, ఎంపిపి పాఠశాలలో ప్రారంభించారు. ప్రధానోపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొని ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

చలివేంద్రం ప్రారంభించిన సర్పంచ్

సుండుపల్లి, మార్చి 28ప్రభాతవార్త:

చిన్నగొళ్లపల్లె గ్రామ పంచాయతీ సర్పంచ్ జయచంద్ర చలివేంద్రాన్ని మంగళ వారం ప్రారంభించారు. అనునిత్యం ప్రజలతో ఉంటూ ప్రజాసేవలో అలుపెరని సేవాభావంతో ముఖ్యమంత్రి ఆశయాలను, సిద్ధాంతాలను ఆచరిస్తూ నాటికి నేటికి సంక్షేమ పథకాలను ప్రజలకు అందజేస్తున్న ప్రజా నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డి అని అభినందిస్తూ రాబోయే 2024 సంవత్సరంలో ముఖ్యమంత్రిగా జగనన్నను చేసుకోతున్నామని సర్పంచ్ జయచంద్ర కొనియాడారు. పేద ప్రజలకు లబ్ధి పొందుతున్నారంటే జగన్‌మోహన్‌రెడ్డి వలనే ఇలాంటి పథకాలను అమలు చేసిన ముఖ్యమంత్రి భారతదేశంలోనే లేడని, టిడిపి, జనసేన, బిజెపి పునరాలోచించుకోవాలని తెలిపారు. పేదలకు న్యాయం జరుగుతుంటే ఓర్చుకోలేక ముఖ్యమంత్రిపై నింధలు వేస్తూ పుస్తకాలు రచించి తప్పుడు కథనాలు రాసి చరిత్ర అంటే ప్రజలు నమ్మరని తగిన గుణపాఠం చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని మండిపడ్డారు.

10న తలనీలాలు, టెంకాయల విక్రయం

పెండ్లిమర్రి, మార్చి 28, ప్రభాతవార్త:

పెండ్లిమర్రి మండలంలోని నందిమండలం గ్రామ సమీపంలో కొండపై వెలసిన కొండ గంగమ్మ దేవస్థానానికి సంబంధించిన భక్తాదుల ద్వారా వచ్చే తలనీలాలు వసూలు చేసుకొని అమ్ముకొనే హక్కుకు గాను అలాగే టెంకాయల పెట్టుకొని అమ్ముకొనే హక్కులకు గాను ఏప్రిల్ 10వ తేదీ ఉదయం 10 గంటలకు వేంపల్లె శ్రీవృషభాచలేశ్వర స్వామి వారి కల్యాణ మండపంలో వేలం పాట నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో మారుతీ ప్రసాద్ యాదవ్, ఆలయ ఛైర్మన్ అనురాధ్, దర్మకర్తల మండలి ఒక ప్రకటనలో తెలిపారు. వేలం పాటలో పాల్గొనే వారు ముందుగా తలనీలాలు సేకరణకు డిపాజిట్టు రూ.30వేలు, టెంకాయల విక్రయానికి రఉఊ.10వేలు చెల్లించి వేలంలో పాల్గొనాలని వారు కోరారు.

బిజేపీ రాయచోటి అసెంబ్లీ కన్వీనర్‌గా అరమాటి శివగంగిరెడ్డి

రాయచోటి రూరల్, మార్చి 28, ప్రభాతవార్త:

అన్నమయ్య జిల్లా రాయచోటి అసెంబ్లీ కన్వీనర్‌గా నియమించినట్లు ఆర మాటి శివగంగిరెడ్డి ప్రకటనలో తెలిపారు. నాపై నమ్మకం ఉంచి నన్ను అసెంబ్లీ కన్వీనర్‌గా నియమితులయ్యేందుకు సహకరించిన జాతీయ నాయకులు సత్య కుమార్‌కు, రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజుకు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విష్ణు వర్ధన్‌రెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు శశిభూషణ్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు సుబ్బారెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ రాయచోటి నియోజకవర్గంలో ప్రతి భాజపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులను కలుపుకొని పోతూ రాబోవు ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించుకునేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు.కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు వెంకటేష్, అన్నమ్య జిల్లా కాపు సంక్షేమ శాఖ ప్రధాన కార్యదర్శి రెడ్డి ప్రసాద్ రాయల్, చంద్ర శేఖర్‌రెడ్డి, ఓబీసీ జిల్లా అధ్యక్షులు రేపన శివప్రసా

ప్రయాణీకులు కోరిన చోట బస్సును ఆపాలి

ఆర్టీసి వన్‌డిపో మేనేజర్ వెంకటరమణారెడ్డి

మదనపల్లె, మార్చి 28 ప్రభాతవార్త :

ప్రయాణీకులు చేయెత్తి ఆపినచోటల్లా బస్సులు నిలపాలని మదనపల్లె ఆర్టీసి వన్‌డిపో మేనేజర్ ఎం.వెంకటరమణారెడ్డి తెలిపారు. మంగళవారం డిపో ప్రాంగణం లో గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెకానికల్ ఉద్యోగులు బస్సులను ఖండీషన్ లో ఉంచి డ్రైవర్లు సంతోషంగా డ్యూటీ చేసే విధంగా ఉండాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఫిర్యాదులు ఎక్కువుగా వస్తున్నాయని ప్రయాణీకులతో మర్యాదగా ప్రవర్తించి సమయపాలన పాటించాలన్నారు. ఆర్టీసి సర్వీసుల్లో ఆదాయం పెంచేందుకు కృషి చేయాలన్నారు. డిపో ఈపికే-40.00కు తీసుకురావాలని కోరారు. ఆదర్శ ఉద్యోగుల అభినందన సభ నిర్వహించి నగదు బహుమతి ప్రధానం చేయడం జరిగిందన్నారు.

బిజెపి అసెంబ్లీ కన్వీనర్‌గా భగవాన్

మదనపల్లె, మార్చి 28 ప్రభాతవార్త :

మదనపల్లె నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ కన్వీనర్‌గా భగవాన్ నియా మకం అయ్యారు. రాష్ట్ర అధ్యక్షులు సోమువీర్రాజు నుండి మంగళ వారం ఉత్త ర్వులు జారీ అయ్యాయి. ఈ సందర్భం గా కన్వీనర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బిజెపి తనను అసెంబ్లీ కన్వీనర్‌గా నియమించడం పట్ల అభినందనలు తెలిపారు. రాష్ట్ర అధ్యక్షులు, జిల్లా అధ్యక్షులు నమ్మకాన్ని వమ్ము చేయకుండా నియోజక వర్గంలో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఏవి. సుబ్బారెడ్డి, బిజెవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి ఆనంద్, పులి నరేంద్రరెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

4న ఢిల్లీలో కురబల రౌండ్‌టేబుల్ సమావేశం

రాష్ట్ర అధ్యక్షులు జబ్బల శ్రీనివాసులు

మదనపల్లె, మార్చి 28 ప్రభాతవార్త :

కురబ, కురమలకు బిసి వద్దు, ఎస్‌టి ముద్దు అంటూ ఏప్రిల్ 4న ఢిల్లీ ఆంధ్రాభవన్ వద్ద రౌండ్‌టేబుల్ సమావేశాలు చేపట్టనున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు జబ్బల శ్రీనివాసులు ఓ ప్రకటనలో తెలిపారు. ఢిల్లీలో జరిగే రౌండ్‌టేబుల్ సమావేశానికి ప్రతి ఒక్క కురబ నాయకులు, మేథావులు, ఉద్యోగులు, యువత విచ్చేయాలని పిలుపునిచ్చారు. హలో కురబ, చలో ఢిల్లీ నినాదాన్ని ఇచ్చారు. కురబల ను ఎస్‌టి జాబితాలో చేర్చేందుకు కృషి చేస్తానన్నారు. కురబ, కురబలను ఎస్‌టి జాబితాలో చేర్చితే వచ్చే లాభాలను వీడియో ద్వారా రాష్ట్రం లోని కురబలందరికి తెలియజేశారు. కావున ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు.

నేడు షెడ్యూల్ తెగల కమిషన్ సభ్యులు పర్యటన

మదనపల్లె, మార్చి 28 ప్రభాతవార్త :

రూరల్ మండలంలోని కోటావారిపల్లె గ్రామ పంచాయితీ నందు బుధవారం షెడ్యూల్ తెగల కమీషన్ సభ్యులు వాదిత్య శంకర్‌నాయక్ పర్యటించనున్నట్లు తహశీల్దార్ సికె.శ్రీనివాసులు తెలిపారు. కోటావారిపల్లె తాండా నందు ఉదయం 9.30గంటలకు తాండావాసులతో పరిచయం సమావేశం ఉంటుందన్నారు. అన్ని శాఖలకు చెందిన మండల స్థాయి అధికారులు ఈ కార్యక్రమానికి హాజరు కావాలని ఆయన కోరారు.

స్కాలర్‌షిప్ టెస్టుకు ఎంపికైన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

మదనపల్లెక్రైం, మార్చి 28 ప్రభాతవార్త :

ప్రభుత్వం నిర్వహించిన నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్‌కు మదనపల్లె పట్టణం బాబునగర్ ఎంపియూపి స్కూల్‌కు చెందిన ఇద్దరు విద్యార్థులు అర్హత సాధించినట్లు హెచ్‌ఎం సరస్వతి తెలిపారు. పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులు హర్షిత, తేజశ్రీ పరీక్షల్లో ప్రతిభ చాటి స్కాలర్‌షిప్‌కు ఎంపి కయ్యారు. అర్హత సాధించిన విద్యార్థులను అందుకు కృషి చేసిన ఉపాధ్యాయు లను ప్రధానోపాధ్యాయురాలు అభినందించారు.

అంగరంగ వైభవంగా గంగజాతర

రామసముద్రం, మార్చి 28 ప్రభాతవార్త :

రామసముద్రం మండల కేంద్రంలోని గాజుల నగరంలో వెలసిన బోయకొండ గంగమ్మ, కుంటి గంగమ్మ, బీసికాలనీలో ఉన్న దుర్గమ్మ గుడికి దీపాలు, గెరిగెలు, దీలు బోణాలు మోసి మహిళలు మొక్కులు తీర్చుకొన్నారు. అమ్మవారికి పొంగళ్ళు వండిపెట్టి జంతు బలి కొట్టి పూజలు చేశారు. ప్రతి ఏటా ఈ గ్రామంలోని ప్రజలు జాతర జరుపుకోవడం ఆనవాయితీ. గ్రామమంతా సందడిగా నెలకొంది. భక్తులకు పూజారులు తీర్థప్రసాదాలు అంద జేశారు.

కార్మికుల పక్షపాతి సీఎం వైఎస్.జగన్

కడప కార్పొరేషన్, మార్చి 28, ప్రభాతవార్త:

కార్మికుల సమస్యల పరిష్కారానికి అధికారంలోకి వచ్చిన వెంటనే తీసుకున్న చర్యలకు కార్మిక లోకం సీఎం జగన్ మోహన్‌రెడ్డికి నీరాజనం పలుకుతుందని ఉప ముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా, నగర మేయర్ కె.సురేష్ బాబు, ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి అన్నారు. వైఎస్ఆర్‌టీయూసీ జిల్లా అధ్యక్షులు మల్లూరి జాషువా, నగర అధ్యక్షులు ఎ1 అంబులెన్స్ నాగరాజు ఆధ్వర్యంలో మంగళవారం కడప వైకాపా కార్యాలయంలో ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. వైఎస్ఆర్ టీయూసీ జెండాను ఆవిష్కరించారు. సందర్భంగా వైఎస్ఆర్‌టీయూసీ జిల్లా నగర అధ్యక్షులు జాషువా, నాగరాజు మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్‌వాడీ, ఆశావర్కర్లు, ఆయాల జీతాలు పెంచి వారి జీవితాల్లో వెలుగు నింపిందన్నారు.కార్యక్రమంలో కార్పొరేషన్ ఛైర్మన్ పులి సునీల్, వైకాపా నేతలు అప్జల్‌ఖాన్, సుబ్బారెడ్డి, వినోద్, సంపత్, సాయిదత్త, టీపీ వెంకట సుబ్బమ్మ, చైతన్య, కృష్ణవేణి, రత్నకుమారి, మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు చెంగల్‌రెడ్డి, ఆర్పీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు మరియ, ఆర్టీసీ యూనియన్ అధ్యక్షులు బాబా ఫకృద్దీన్, లగేజీఅండ్‌ఆటో యూనియన్ చంద్ర మౌళీ రెడ్డి, రవిశంకర్‌రెడ్డి భవన నిర్మాణ కార్మికుల యూనియన్ రాజా, అంబు లెన్స్ యూనియన్ శివ, తోపుడుబండ్ల యూనియన్ మియా, డాక్టర్ యూనియన్ నాగేంద్ర నాయక్, ఔట్ సోర్సింగ్ యూనియన్ దాసరి నరసింహా, రవిశంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఒంటిపూట బడులు తక్షణం ప్రకటించాలి

కడప ఎడ్యుకేషన్, మార్చి 28, ప్రభాతవార్త:

రాష్ట్ర వ్యాప్తంగా విపరీతమైన ఉష్ణోగ్రతలు నమోదవుతున్న నేపథ్యంలో వెంటనే ఒంటి పూట బడులను ప్రారంభించాలని ఏపీటీఎఫ్ నాయకుడు డిమాండ్ చేశారు. అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు అలీఖాన్ మాట్లాడుతూ ఉష్ణోగ్రతలు తీవ్రంగా పెరిగిపోతున్నందున ఒంటి పూటబడులు తక్షణం ప్రకటించాలన్నారు. కడప జిల్లా ప్రధాన కార్యదర్శి సీవీ ప్రసాద్ మాట్లాడుతూ వేడి తీవ్రత పెరుగుతున్నందున వేసవి సెలవులు సైతం ఏప్రిల్ 24 నుంచి ప్రకటించాలని కోరారు. లేకపోతే విద్యార్తులు అనారోగ్యం పాలయ్యే ప్రమాదం ఉందన్నారు. అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి చంగలరెడ్డి మాట్లాడుతూ పాఠశాలల పని వేళలని వెంటనే మార్చాలని కోరారు. 12 గంటల వరకే పని చేసేలా చూడాలని కోరారు. ఎండలు పెరుగుతున్నందున వడగాల్పులు పెరిగే అవకాశం ఉందన్నారు. పిల్లలు ఉక్కపోతకు గురవుతున్నారన్నారు. నిపుణుల సహాలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

మీ ఆదరణ నాకు స్ఫూర్తిదాయకం

– ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి

తంబళ్లపల్లె, మార్చి 28, ప్రభాతవార్త:

మహిళామతల్లులు నాపై చూపిస్తున్న ఆదరణ, ఆప్యాయత ఎల్లప్పుడు నాకు స్ఫూర్తిదాయకమని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి మహిళలను ఉద్దేశించి భావోద్వేగంగా చెప్పారు. మంగళవారం గడప గడపకు ఎమ్మెల్యే కార్యక్రమంలో ఆయన మర్రిమాకులపల్లెలో సుడిగాలి పర్యటన చేశారు. ప్రతి గడపలో అందరిని ఆప్యాయంగా పలకరించి ప్రభుత్వ అభివృద్ధి పథకాలు, సంక్షేమ ఫలాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ప్రజలు సైతం ఎమ్మెల్యేతో మమేకమై గతంలో ఏ ఎమ్మెల్యే ఇలా గడప గడపకు తిరిగిన దాఖలాలు లేవని వమీ రాకతో సమస్యలు పూర్తిగా పరిష్కారం అయ్యాయని చెప్పారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం మేనిఫెస్టోలో చెప్పిన పథకాల కంటే మిన్నగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి దక్కిందన్నారు. నేను సైతం మీ కోసం మీ సంక్షేమం కోసం ఇక్కడే స్థిర నివాసం ఏర్పరచుకొని మీలో ఒకడిగా పని చేస్తున్నా మరో మారు ఆశీర్వదించాలని మీ సేవ చేసే భాగ్యం కల్పించాలని కోరారు. తొలుత ఎమ్మెల్యేకు గ్రామ గ్రామన మహిళలు పెద్దఎత్తున కర్పూర హారతులతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు రేపన చౌడేశ్వర, మల్లయ్య కొండ ఛైర్మన్ కె.ఆర్.మల్‌రెడ్డి, మండల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ నారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ వెంకట రమణారెడ్డి, సర్పంచ్ జ్యోతి, అధికారులు, మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణంతో చరిత్ర సృష్టించిన ఎమ్మెల్యే

– డా.జాస్తి వీరాంజనేయులు

తంబళ్లపల్లె, మార్చి 28, ప్రభాతవార్త:

తంబళ్లపల్లెకు సమీపంలోని దశాబ్దాల పురాతన చరిత్ర కలిగిన మల్లయ్య కొండ ఆలయ పునర్నిర్మానంతో ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి చరిత్ర లో నిలిచిపోతాడని అఖిల భారత పంచా యతీ పరిషత్ (న్యూఢిల్లీ) జాతీయ కార్యదర్శి, ఏపీ రాష్ట్ర పంచాయతీ పరిషత్ ఛైర్మన్ జాస్తి వీరాంజ నేయులు కొనియాడారు. మంగళవారం ఆయన మల్లయ్య కొండ మహశివుని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆలయ నిర్మాణంతో పాటు కొండకు డబుల్ రోడ్డు, స్వామి వారి పుష్కరిణి, పంచాయతీరాజ్ గెస్ట్ హౌస్, ఇంకా పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం పెద్దిరెడ్డి కుటుంబానికి ఆ ఘనత దక్కినట్లు చెప్పారు. రాబోయే రోజుల్లో మల్లయ్య కొండ రాష్ట్రంలోని శ్రీశైలం తరువాత మరో శైవ క్షేత్రంగా వెలుగొం దడం ఖాయమన్నారు. ఎమ్మెల్యే తంబళ్లపల్లెలోనే స్థిర నివాసం ఏర్పరచుకొని ప్రజలతో మమేకమై గతంలో ఏ ఎమ్మెల్యే చేయని అభివృద్ధి పనులు చేయడం విశేషమన్నారు. ఆయన వెంట గంగరాజు లేపాక్షి, గంగరాజు హరినాథబాబు, సర్పంచుల సంఘం అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, ఆలయ పూజారులు ఈశ్వరప్ప, మల్లికార్జున, ఆలయ కమిటీ సభ్యులు దేవాదాయ కమిటీ అధికారి పాల్గొన్నారు.

ప్రజాగ్రహానికి గురికాక తప్పదు

– కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చీకటి చార్లెస్

కడప వైద్యవిభాగం, మార్చి 28, ప్రభాతవార్త:

తమ కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత రాహుల్ గాంధీ పట్ల కేంద్ర బీజేపీ ప్రభుత్వం చారిత్రక తప్పిదం చేసిందని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చీకటి చార్లెస్ మండి పడ్డారు. ప్రజల చేత, ప్రజల కోసం ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధి, పార్లమెంటు సభ్యులైన రాహుల్ గాంధీపై తొందర పడి అనర్హత వేటు వేయడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. దొంగలకు నాయకునిగా చెలామణి అవుతున్న మోదీ అనాలోచిత చర్యలను దేశ ప్రజలు తీవ్రంగా పరిగణిస్తున్నారని ధ్వజమెత్తారు. అసమర్థ వెధవలకు పదవులొస్తే పరిస్థితి ఇలాగే ఉంటుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ పట్ల చేసిన తప్పిదాన్ని సరిదిద్దుకొనే విధంగా వ్యవహ రించాలని సూచించారు. బీజేపీ నేత మోదీ తీసుకున్న నిర్ణయం దుర్మార్గమని విరుచుకు పడ్డారు. మోదీకి ఘోరీ కట్టే రోజులు దగ్గర పడ్డాయని హెచ్చరించారు. రాహుల్ గాంధీతో పాటు భారతదేశాన్ని కాపాడుకోకపోతే దేశం ప్రమాదంలో పడే పరిస్థితి ఉందని హెచ్చరించారు.

పేద ప్రజలకు న్యాయం చేయాలి

– అఖిలపక్ష నాయకులు డిమాండ్

కడప వైద్యవిభాగం, మార్చి 28, ప్రభాతవార్త:

కేసీ కెనాల్ పరివాహక ప్రాంతంలో ఇళ్లు నష్టపోయిన వారి గృహాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి వారికి న్యాయం చేయాలని అఖిలపక్ష నాయకుల డిమాండ్ చేశారు. మంగళవారం టీడీపీ నాయకులు లక్ష్మిరెడ్డి, కాంగ్రెస్ నాయ కులు సత్తార్, అయ్యవారయ్య, మద్దిలేటి, మల్లి, సీపీఎం చంద్ర రెడ్డి, ఓబులేసు, ఆర్‌సీపీ మగ్బుల్, బీఎస్పీ గురప్ప, ఆమ్ ఆద్మీ డా.శ్రీనివాసులు, సీపీఐ (ఎం.ఎల్) రాము, ఎంఆర్ఎఫ్ దస్తగిరి, ఆవాజ్ ఫరూక్, హేతువాద సంఘం నాయకులు సీఆర్‌వీ ప్రసాద్, జమీల, తస్లీమా నాయకులు ఇళ్లు నష్టపోయిన ప్రాంతాన్ని పరిశీలిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల ఇళ్లను 40అడుగల మేర రోడ్డు కోసం అధికారులు చెప్పి కూల్చడం సరికాదన్నారు. మున్సిపల్ అధికారులు ఇంటి, నీటి పన్ను, చెత్తపన్ను తీసుకుంటూ పట్టా స్థలం ఏదో వంక పొరంబోకు ఏదో తెలిసినా కూడా క్లియరెన్స్ ఇచ్చారు. ఇరిగేషన్ శాఖాధికారులు కూడా ఇది వంక పొరంబోకు అని ఏ రోజు కూడా అభ్యంతరం చెప్పలేదని తెలిఎపారు. పేదల ఇళ్లు కూలుస్తుంటే అన్ని రాజకీయ పార్టీలుగా ప్రజా సంఘా లుగా అంగీక రించే ప్రసక్తే లేదన్నారు. త్వరలో ఈ విషయమై అఖిలపక్ష కమిటీ నాయకత్వంతో సమావేశం ఏర్పాటు చేసి భవిష్యత్తు కార్యక్రమాన్ని రూపొందిస్తామని తెలిపారు.

కరెంటు ఛార్జీల కొత్త తరహా బాదుడు ఆపాలి

– సీపీఎం జమ్మలమడుగు కార్యదర్శి శివనారాయణ డిమాండ్

జమ్మలమడుగు, మార్చి 28, ప్రభాతవార్త:

కేంద్ర ప్రభుత్వం అదనపు లోడు, పీక్ డిమాండ్ పేరుతో ప్రజలపై కొత్త తరహా కరెంటు ఛార్జీల భారాన్ని మోపాలని జారీ చేసిన ఆదేశాలను అమలు చేయకుండా ప్రభుత్వం వ్యతిరేకించాలని సీపీఎం జమ్మలమడుగు కార్యదర్శి వీరనాల శివనారాయణ డిమాండ్ చేశారు. మంగళవారం జమ్మల మడుగులోని ఎన్జీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి నేరుగా ప్రజలపై వేసే కరెంటు భారాలు కాకుండా కొత్త తరహా భారాలు మోపేందుకు సిద్ధమవుతోం దన్నారు. డిస్కంలు గృహ, వాణిజ్య, విద్యుత్తు కనెక్షన్లు ఇచ్చేటప్పుడు వాడుకునే విద్యుత్తు పరికరాల ఆధారంగా లోడ్‌ను నిర్ణయిస్తారని ఆయన తెలిపారు. కిలోవాట్‌కు 1750, 2 కిలోవాట్‌లకు 3750 చొప్పున వసూలు చేస్తున్నారని ఆయన తెలిపారు. కరెంటు ఛార్జీల కొత్త తరహా భారాలు మోపేందుకు కేంద్రం చేస్తున్న ప్రయత్నాలను రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరే కించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ భారాలకు వ్యతిరేకంగా సీపీఎం ప్రజానీకాన్ని కలుపుకొని పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో సీపీఎం నాయకులు హాజీ కృష్ణారెడ్డి, నాగేష్ పాల్గొన్నారు.

బాలసదనంలో న్యాయ విజ్ఞాన సదస్సు

కడప లీగల్, మార్చి 28, ప్రభాతవార్త:

కడప నగరం అక్కాయపల్లెలో ఉన్న బాలసదన్‌ను మంగళవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జీ తనిఖీ చేసి అనంతరం న్యాయ విజ్ఞాన సదస్సు ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె పిల్లలకు అందుతున్న వసతి సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. వేసవిలో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. న్యాయ సేవలు పథకం 2015 గురించి వివరించారు. ఏమైనా సమస్యలుంటే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కడప వారి దృష్టికి తీసుకునిరావచ్చన్నారు. కార్యక్రమంలో ప్రాంతీయ బాల సదనం సిబ్బంది, పిల్లలు పాల్గొన్నారు.

కూరగాయల మార్కెట్ వేలం రూ.1.28కోట్లు

18 శాతం జిఎస్‌టి అదనం

ప్రొద్దుటూరు మార్చి 28, ప్రభాతవార్త

ప్రొద్దుటూరు మున్సిపల్ కూరగాయల మార్కెట్ సైకిల్ పార్కింగ్ లకు ఫీజులు బాడుగలు వసూలు చేసుకునే గుత్త హక్కుకై జరిగిన వేలంపాట లో కాంట్రాక్టర్ కే సుభాన్ 1 కోటి 28 లక్షల రూపాయలకు దక్కించుకున్నారు మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయ సమావేశ భవనంలో మున్సిపల్ కమిషనర్ పివి రమణయ్య ఆధ్వర్యంలో 2023-24 సంవత్సరానికి గాను మున్సిపల్ కూరగాయల మార్కెట్, సైకిల్ పార్కింగ్, మాంసము చేపల మార్కెట్ గుత్త హక్కుకై వేలం పాటలు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఒక కోటి 18 లక్షలు సర్కారీ వారి పాటగా మొదలుపెట్టిన వేలంపాట చివరకు ఒక కోటి 28 లక్షలకు కాంట్రాక్టర్ సుభాన్ దక్కించుకున్నారు. ఈ వేలం పాటలో సుమారు పదిమంది కాంట్రాక్టర్లు పాల్గొన్నారు. గత 2022-23 సంవత్సరంలో ఒక కోటి 16 లక్షలకు గుత్త దక్కింది కానీ మార్కెట్ ఫీజులు సైకిల్ పార్కింగ్ లకు వేరువేరుగా వేలం నిర్వహించిన సంగతి తెలిసిందే ఈ సంవత్సరం రెండు కలిపి ఒకేసారి వేలంపాట నిర్వహించారు ఈ సంవత్సరం మున్సిపాలిటీకి ఐదులక్షలు అదనంగా ఆదాయం చేకూరునట్లయింది. మార్కెట్ గుత్తా హక్కులు దక్కించుకున్న వారు మున్సిపల్ నిబంధనల మేరకు నిర్ణయించిన ధరలకే ఫీజులు వసూలు చేయవలసి ఉందని మున్సిపల్ కమిషనర్ తెలిపారు పార్టీలో ప్రతి సైకిల్ కు 5 రూపాయలు స్కూటరు ఆటో రిక్షాకు పది రూపాయలు నాలుగు చక్రాల వాహనాలకు 15 రూపాయలుగా వసూలు చేయాలని తెలిపారు. మాంసము చేపల మార్కెట్ గుత్తా హక్కును చప్పిడి కులశేఖర్ రెడ్డి 5 లక్షల 86 వేలకు దక్కించుకున్నారు. మాంసము చేపల మార్కెట్ పొందిన గుత్తేదారులు మున్సిపల్ నిబంధనల మేరకు ఫీజులు వసూలు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ సిఎస్ ఖాజా మొహిద్దిన్ కౌన్సిలర్లు భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి వైయస్ మహమూద్గౌస్ షేక్ మునీర్ మున్సిపల్ కమిషనర్ రమణయ్యతోపాటు అసిస్టెంట్ కమిషనర్ రంగస్వామి మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

బిజెపి ప్రొద్దుటూరు అసెంబ్లీ కన్వీనర్‌గా గొర్రె శ్రీనివాసులు

ప్రొద్దుటూరు మార్చి 28, ప్రభాతవార్త

ప్రొద్దుటూరు నియోజకవర్గ బిజెపి అసెంబ్లీ కన్వీనర్‌గా ప్రముఖ న్యాయవాది గొర్రె శ్రీనివాసులను నియమిస్తూ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు సోమువీర్రాజు మంగళవారం ఉత్వ రులు జారీ చేశారు. భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలకు కన్వీనర్లుగా నియమించిన నేపథ్యంలో ప్రొద్దుటూరు అసెంబ్లీ కన్వీనర్‌గా గొర్రె శ్రీనివాసులను నియమించింది ప్రొద్దుటూరు అసెంబ్లీ కన్వీనర్‌గా గొర్రె శ్రీనివాసులను నియమించడం పట్ల పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి ఇక నుండి కన్వీనర్లే అసెంబ్లీ ఇన్చార్జిలుగా కొనసాగుతారని తెలిపారు.

మహిళలకు మేలు జరిగిందన్న నమ్మకంతోనే తిరిగి అధికారం

ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి

ప్రొద్దుటూరు మార్చి 28, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తన ప్రజా సంకల్ప యాత్ర లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో రాష్ట్ర మహిళలకు మేలు జరిగిందన్న నమ్మకమే తిరిగి రాష్ట్రంలో వైసీపీకి అధికారం దక్కుతుందని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం స్థానిక జిన్నారోడులో వైయస్సార్ ఆసరా ఉత్సవాలలో భాగంగా 14వ వార్డు నుండి 21వ వార్డు ల లోని స్వయం సహాయక గ్రూపు సంఘాల మహిళలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ మూడవ విడత 8 వార్డులలో సుమారు ఇప్పటికే 30 కోట్ల రూపాయల రుణమాఫీ జరిగిందని ఈ విడతకు సంబంధించి 15 కోట్లు నేరుగా మహిళల ఖాతాలలో జమ అవుతుందన్నారు అన్ని వర్గాలకు మేలు చేసిన జగన్ ప్రభుత్వాన్ని తిరిగి అధికారంలోకి తెచ్చుకోవాల్సిన బాధ్యత మనం దరిపై ఉందన్నారు కాబోయే సార్వత్రిక ఎన్నికలలో రాష్ట్ర ముఖ్య మంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డిని నియోజకవర్గ శాసనసభ్యులుగా తనను గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ వేముల పల్లి లక్ష్మీదేవి నాగరాజు వైసిపి పట్టణ అధ్యక్షులు కామిశెట్టి బాబు వైసీపీ సీనియర్ నాయకులు కాకర్ల నాగశేషారెడ్డి సొరి సుభాష్ రెడ్డి కౌన్సిలర్లు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం

మైదుకూరు మార్చి 28, ప్రభాతవార్త

మైదుకూరు మండలం నంద్యాలంపేటలొని జిల్లా పరిషత్ హై స్కూల్‌లొ పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు బదిలీ పై వెళ్లిన ఉపాధ్యా యు లకు సన్మాన కార్యక్రమం జరిగింది. అనంతరం ఉపాధ్యాయులందరు టెన్త్ క్లాస్ విద్యార్థుల పరీక్షలకు సంబంధించిన మెలకువలను సూచించడం జరిగింది. విందు భోజనం తర్వాత ఇటీవల బదిలీలలో పాఠశాల విడిచి వెళ్లిన ఉపాధ్యాయులు తెలుగు పండితులు సిద్ధయ్య, జూనియర్ అసిస్టెంట్ గోవిందరాజులు, రికార్డు అసిస్టెంట్ కౌసర్ బాను సన్మానించడం జరిగింది. అనంతరం పిల్లలు సాంస్కృతిక కార్యక్రమాలతో నృత్యాలతో అలరిం చడం జరిగింది, కార్యక్రమంలొ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, ఉపాధ్యాయులు ఆనంద్ పాల్గొన్నారు.

కల్వర్టు ఏర్పాటులో అధికారుల నిర్లక్ష్యం

జమ్మలమడుగు, మార్చి 28, ప్రభాతవార్త:

జమ్మలమడుగు పట్టణంలోని ప్రొద్దుటూరు రోడ్డులోని జడ్పీ మార్కెట్ హైస్కూలు కాలువపై కల్వర్టు నిర్మాణంలో అధికారులు నిర్లక్ష్య వైఖరి వీడాలని డీవై ఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు ఎల్లయ్య, పట్టణ ఉపాధ్యక్షులు కటిగాళ్ల ప్రసాద్ తెలిపారు. స్థానిక ఎన్జీవో కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రొద్దుటూరు రోడ్డులోని జడ్పీ మార్కెట్ హైస్కూలు వెళ్లడానికి కాలువ పైన కల్వర్టు ఏర్పాటు చేయాలని నాలుగు నెలల నుంచి అధికారులకు పలుమార్లు డీవైఎఫ్ఐ యువజన సంఘం ఆధ్వర్యంలో అధికారులకు విన్నవిం చినా ప్రయోజనం లేకుండా ఉందన్నారు. ఏప్రిల్ 3 నుంచి పదో తరగతి పబ్లిక్ పరీక్షల రాయనున్నారనీ, ఈ పరిస్థితుల్లో విద్యార్థులు ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉందన్నారు. జడ్పీ మార్కెట్ హైస్కూలులో ఒక్క ప్రైవేటు స్కూలు విద్యార్థులకు మాత్రమే పరీక్ష కేంద్రం ఏర్పాటు చేశారని ఇది ప్రజలలో తల్లి దండ్రుల్లో అనేక అనుమానాలకు రేకెత్తిస్తోందన్నారు. పరీక్షలు జరిగే సమయంలో అయినా తాత్కాలిక కల్వర్టు ఏర్పాటు చేసి విద్యార్థులు ప్రమాదానికి గురి కాకుండా చూడాలని కోరుతున్నామన్నారు.

వేలం పాటలో రూ.2లక్షలు ఆదాయం

పెద్దమండ్యం మార్చి28 ప్రభాతవార్త

మండలంలోని తురకపల్లె పంచాయితీకి సంబందించిన పడసాలబండ, వారపు సంత వేలంపాటలో లక్షరూపాయలు ఆదాయంవచ్చినట్లు సర్పంచ్ బయ్యారెడ్డి తెలిపారు. మంగళవారం వేలంపాటలో పడసాలబండకు లక్ష రూపాయలు పాడి కోటకొండశివకుమార్ దక్కించుకున్నారు.వారపుసంత లక్షా , వెయ్యికి విశ్వనాథ రెడ్డి వేలంపాటలో దక్కించుకున్నారు. దీంతో పంచాయితీకి లాభం వచ్చిందని ఆ సొమ్మును పంచ

స్కౌట్ నైతిక విలువలు నేర్పుతుంది

– జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి డా.అంబవరం ప్రభాకర్‌రెడ్డి

కడప ఎడ్యుకేషన్, మార్చి 28, ప్రభాతవార్త:

కడప నగరం శంకరాపురంలోని స్కౌట్ ప్రాంతీయ కార్యాలయంలో జరుగుతున్న స్కౌట్ మాస్టర్లు, గైడ్ కెప్టెన్లకు జరుగుతున్న శిక్షణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి డా.అంబవరం ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో క్రమశిక్షణ, నైతిక విలువలు, సామాజిక సేవ, దేశ భక్తి పెంపొం దడానికి స్కౌట్ శిక్షణ ఎంతగానో తోడ్పడుతుందన్నారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించడం ద్వారా మంచి పౌరులుగా తయారు చేయడానికి స్కౌట్స్ అండ్ గైడ్స్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్‌కు చెందిన స్కౌట్ మాస్టర్లు, గైడ్ కెప్టెన్లు అందరూ ఏడు రోజుల పాటు పొందుతున్న శిక్షణను వారి పాఠశాలల్లో సక్రమంగా అమలు చేయా లన్నారు. స్కౌట్ క్రమశిక్షణకు మారు పేరని, విద్యార్థి దశలో ప్రతి విద్యార్థి స్కౌట్‌లో చేరాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్కౌట్ అండ్ గైడ్స్ సెక్రటరీ మడితాటి నరసింహారెడ్డి, అసిస్టెంట్ స్టేట్ ఆర్గనై జింగ్ కమిషనర్ లక్ష్మీకర్, అసిస్టెంట్ సెక్రటరీ శివప్రసాద్, ట్రెజరర్ రమణయ్య, ఎల్‌ఓసీలు వెంకటేశ్వర్లు, శకుంతలమ్మ, శంకరమ్మ, ఎస్‌టీసీలు ఉమాదేవి, మోహన్‌రావు, ఎస్‌ఓసీలు రజియా బేగం, ఏఎల్టీ శివప్ పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

రాయచోటి, మార్చి 28ప్రభాతవార్త:

రాయచోటి పట్టణంలో నిదా పాఠశాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. విద్యార్థులు, ముస్లిం సోదరులతో కలిసి ఆయన ఇఫ్తార్ విందును స్వీకరించారు. రంజాన్ మాస ంలో దైవ చింతనతో నెలరోజుల పాటు నియమబద్ధ జీవితం గడపడం వల్ల చక్కని క్రమశిక్షణ, ఓర్పు, సానుభూతి, సేవాభావం వంటి సద్గుణాలు అలవడటంతో ఆటు జీవితంలో ఎలాంటి కఠిన పరీక్షలనైనా ఎదుర్కోగలమనే ఆత్మ విశ్వాసం పెంపొందుతుందని శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు.కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ బయారెడ్డి, వి.ఆర్. విద్యాసంస్థల అధినేత వి.ఆర్.రెడ్డి, నిదా కరస్పాంటెంట్ నిస్సార్ అహమ్మద్, వైఎస్సార్ సిపి మైనార్టీ జిల్లా అధ్యక్షుడు బేపారి మహమ్మద్ ఖాన్, కౌన్సిలర్ కొలిమి చాన్‌బాషా, వక్ఫ్‌బోర్డు జిల్లా సభ్యుడు నవరంగ్ నిస్సార్, మూసా తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో తండ్రి తనయులకు తీవ్ర గాయాలు

రామాపురం, మార్చి 28ప్రభాతవార్త:

మండలంలోని కర్నూలు-చిత్తూరు జాతీయ రహదారిలోని బిసి కాలనీ సమీపంలో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తండ్రి తనయులకు తీవ్ర గాయాలైనట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. నల్లగుట్టపల్లి పంచాయతీ బిసి కాలనీకి చెందిన సూరి తన టివిఎస్‌లో రామాపురం ఆస్పత్రికి వెళ్లి తిరిగి ఇంటికి వస్తుండగా రాయచోటి నుంచి కడప వైపు వెళ్తున్న టిఎన్23 ఏఎం 0471 నెంబర్ లారీ ఎదురుగా వస్తున్న ఎపి04 బికె 0861 టూవీలర్‌ను ఢీకొనడంతో స్కూటర్‌లో వస్తున్న సూరి (26) తనయుడు భరత్ (4)కు తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న రామాపురం పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని 108 వాహనంలో చికిత్స నిమిత్తం రాయచోటి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. సూరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

అసైన్‌మెంట్ ద్వారా పేదలకు భూ పంపిణీ

తహసీల్దార్ పీర్‌మున్నీ

ఓబులవారిపల్లె, మార్చి 28, ప్రభాతవార్త:

ఓబులవారిపల్లె మండలంలో 8వ విడత జరగనున్న భూ పంపిణీ కార్యక్రమంలో అర్హులైన పేదలందరికీ అసైన్‌మెంట్ కమిటీ ద్వారా ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు ఆధ్వర్యంలో భూ పంపిణీ చేయడం జరుగుతుందని తహసీల్దార్ పీర్‌మున్నీ సూచించారు. మంగళవారం మండల పరిధిలోని నూతనపల్లె గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో అసైన్‌మెంట్ సమావేశాన్ని నిర్వహించారు. భూములు లేని ప్రతి ఒక్కరూ తహసీల్దారుకు వినతిపత్రం అందించడంతో వాటి మేరకు ఆమె సమావేశం ఏర్పాటు చేసి వారి పేర్లు నమోదు చేసుకోవడంతో పాటు భూమి వివరాలు, ఎక్కడెక్కడ ప్రభుత్వ భూములున్నాయనే విషయాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రామ్మోహన్, వీఆర్వో పెంచలయ్య తదితర అధికారులు పాల్గొన్నారు.

కాంస్య పతక విజేతకు ఎమ్మెల్యే అభినందనలు

దువ్వూరు, మార్చి 28, ప్రభాతవార్త:

మండల పరిధిలోని భీమునిపాడు గ్రామానికి చెందిన గొడ్లవిడు రవిశంకర్ ఇటీవల వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్‌లో కాంస్యపతకం సాధించడంతో మంగళవారం మైదుకూరు ఎమ్మెల్యే రఘురామిరెడ్డి రవిశంకర్‌ను సన్మానించి అభినందనలు తెలిపారు. రవిశంకర్ ఇటీవల ఛండీఘడ్‌లో జరిగిన జాతీయ స్థాయి వెయిట్‌లిఫ్టింగ్ పోటీలలో వైవీయూ తరుపున పాల్గొన్నారు. ఈ పోటీలో 298 కిలో విభాగంలో రవిశంకర్ కాంస్య పతకాన్ని సాధించాడు. అప్పట్లో వైవీయూ వైస్‌ఛాన్సలర్, అధ్యాపకులు అభినందనలు తెలిపారు. మంగళవారం భీమునిపాడు గ్రామంలో ఎమ్మెల్యేతో పాటు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు ఇరగంరెడ్డి తిరుపాల్‌రెడ్డిలతో కలిసి రవిశంకర్‌ను సన్మానించారు. ఇంకా పలు పోటీల్లో పాల్గొని మంచి ఫలితాలు సాధించాలన్నారు. కార్యక్రమంలో మండల వైసిపి నాయకులు పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

– సోదరుడి ఫిర్యాదు మేరకు రీ పోస్టుమార్టం

ఓబులవారిపల్లె, మార్చి 28, ప్రభాతవార్త:

ఓబులవారిపల్లె మండలం గోవిందంపల్లె పంచాయతీ పోలివాండ్లపల్లె గ్రామానికి చెందిన వెంకటేష్(48) అనే వ్యక్తి అనుమానాస్పదంగా మృతి చెందడంతో ఆ వ్యక్తిని ఖననం చేశారు. ఆ తరువాత బంధువుల మధ్య మాటా మాటా పెరిగి ఆయన కుమారుడే హత్య చేశాడని మృతుడి సోదరుడు ఓబులవారిపల్లె పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు వెంకటేష్ మృతదేహాన్ని తిరిగి రీ పోస్టు మార్టం చేయించి అనుమానాస్పదం కింద కేసు నమోదు చేశారు. పోస్టుమార్టం తరువాత పూర్తి వివరాలు సేకరించి చట్టబద్ధమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు. ఈ నేపథ్యంలో ఆయన కుమారుడు శివప్రసాద్ మద్యం మత్తులో ఇరువురు ఘర్షణ పడి హత్య చేసినట్లు గ్రామంలో ఎక్కడ చూసినా గుసగుసలు వినిపిస్తున్నాయి. అంతే కాకుండా పూర్తిగా బంధువుల్లో కుమారుడే హత్య చేసినట్లు పలువురు ఆరోపిస్తున్నారు. ఏది ఏమైనా నిజా నిజాలు పోస్టుమార్టం తరువాత తెలియాల్సి ఉంది.

ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా సిఎం కృషి

ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు

రైల్వేకోడూరు రూరల్, మార్చి 28 ప్రభాతవార్త

రాష్ట్రంలో అనారోగ్యంతో బాధపడుతున్న ప్రతి ఒక్క కుటుంబానికి విలేజ్ క్లీనిక్‌ల ద్వారా ఫ్యామిలీ డాక్టర్ సేవలను అత్యంత అద్భుతంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏర్పాటు చేసి ప్రతిఒక్క నియోజకవర్గంలోని ప్రజలందరి కోసం మొబైల్ సేవ ద్వారా అందరి ఆరోగ్యానికి భరోసా కల్పించేవిధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే కొరముట్ల అన్నారు. అప్పటి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో పాదయాత్రలో ఇచ్చిన హామీలను అమలు చేసుకొంటూ చెప్పినవి, చెప్పనవి విజయవంతంగా ఏర్పాటు చేసి ప్రజలను ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిరంతరం శ్రమిస్తున్నారన్నారు. నియోజకవర్గారనికి కేటాయించిన ఫ్యామిలీ డాక్టర్ వాహనాన్ని ఆయన లాంఛనంగా స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ప్రారంభించారు. ప్రతి ఒక్క అవసరతలను తీర్చే లక్ష్యంగా ఈ వాహనం పని చేస్తుందని, అందుకు సంబంధించి ప్రతిఒక్క వైద్య సంబంధిత సూచనలు, సలహాలు అన్నీ ఈ వాహనంలోనే ఉంటాయన్నారు.కార్యక్రమంలో వైస్ ఎంపిపి రామిరెడ్డి, పంజం సుకుమార్‌రెడ్డి, తోట శివసాయి, తహశిల్దారు రామ్మోహన్, ఇన్‌ఛార్జి ఎంపిడిఒ సిహెచ్ నాగార్జున, వైద్యులు సానె శేఖర్, బ్రహ్మకుమారి, రమేష్, సందీప్, జడ్‌పిటిసి పాలెంకోట రత్నమ్మ, వైసిపి సర్పంచ్‌లు నాయిని హరికిష్ణారెడ్డి, ఆనాల కవితా చెంగల్‌రెడ్డి, దొమ్మరాజు సుబ్రమణ్యంరాజు, గోపి, చంద్రశేఖర్, వైఎస్ కరిముల్లా, రమేష్, నాగేంద్రతో పాటు వైసిపికి చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.

నూతన ధ్వజస్తంభ మండలారాధనోత్సవం

బి.మఠం, మార్చి 28, ప్రభాతవార్త :



జగద్గురువులు త్రికాలజ్ఞాని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి సన్నిధిలో గతనెల ఫిబ్రవరి 14,15,16 తేదీలలో నూతన జీవధార ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవము 3 రోజుల పాటు అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది. 28 మంగళవారం నాటికి ధ్వజస్తంభం ప్రతిష్టించి 41 రోజు పూర్తైన సందర్భంగా దేవదాయశాఖ ఫిట్ పర్సన్ శంకరబాలాజీ ఆధ్వర్యంలో మఠం మేనేజర్-ఈశ్వరయ్య ఆచారి పర్యవేక్షణలో గుడి ఆవరణంలోని ధ్వజస్తంభం వద్ద భవిష్యత్తుమఠాధిపతి శ్రీ వెంకటాద్రి స్వామి, వారి సోదరులు, వీరంభట్లయ్య లు కుటుంబ సమేతంగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఉదయం నుండి నూతన ధ్వజస్తంభ మండలారాదన పూజ కార్యక్రమాలను ఆస్థాన సిద్ధాంతి ఇడమ కంటి జనార్దన శివాచార్య ద్వారా హెూమములు, మండలా రాధన ప్రత్యేక పూజలను ధ్వజస్తంభ దాతలుగా తంబళ్లపల్లె గ్రామస్తులు నిర్వహించారు. ప్రత్యేక పూజల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా శ్లోకా పాఠశాల వార్షికోత్సవం

వేంపల్లె, మార్చి 28, ప్రభాతవార్త :

వేంపల్లె శ్లోకా పాఠశాల ఆరో వార్షికోత్సవ వేడుకలను కరస్పాండెంట్ నవనీశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఏర్పాటు ఏసిన ఈ వార్షికోత్సవ వేడుకకు జడ్పీటీసీ సభ్యుడు రవికుమార్‌రెడ్డి, ఏపీసీసీ మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి, ఏపీఐఐసీ డైరెక్టరు కె.చంద్ర ఓబుళరెడ్డి, సర్పంచి ఆర్.శ్రీనివాసులు, వైఎస్ఆర్‌సీపీ నేత ఎన్.ఎస్.దర్బార్, ఒంగోలు ట్రిపుల్‌ఐటీ అధ్యాపకులు భాస్కర్‌రెడ్డి, మండల విద్యాశాఖ అధికారి వీరారెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యా సంస్థ స్థాపించిన అనతి కాలంలోనే వేంపల్లె మండలంలో పేరు ప్రఖ్యాతలు, సంపాదించిన ఘనత శ్లోకా పాఠశాలకు దక్కిందన్నారు. అంతేకాకుండా పెద్దపెద్ద నగరాల్లో కార్పొరేట్ విద్యా సంస్థలతో సమానంగా విద్యా బోధనను వేంపల్లె మండల విద్యార్థులకు అందజేయడం ఎంతో ప్రశంసనీయమన్నారు. కార్యక్రమంలో కవి వరప్రసాద్, వైఎస్ఆర్‌సీపీ జిల్లా యువజన ప్రధాన కార్యదర్శి కసిరెడ్డి ఆదినారాయణరెడ్డి, మానవత అధ్యక్షుడు కావలి క్రిష్ణతేజ, ఆర్జీయూకేటీ అధ్యాపకులు అనీల్‌కుమార్‌రెడ్డి, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నతశిఖరాలు అధిరోహించాలి

ఎఐటిఎస్ అధినేత చొప్పా గంగిరెడ్డి

రాజంపేట అర్బన్, మార్చి 28 ప్రభాతవార్త

చదువుతో పాటు ఉద్యోగం, సమాజానికి సేవ, మాతృదేశానికి తిరిగి తాము ఏమి ఇవ్వగలమని విద్యార్థులు తమకు తాము ప్రశ్నించుకోవాలని అన్నమాచార్య విద్యాసంస్థల అధినేత చొప్పా గంగిరెడ్డి కోరారు. మంగళవారం ఎఐటిఎస్‌లో కంప్యూటర్ సైన్స్ చివరి సంవత్సరం విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ ఎంతో కీలకమైందన్నారు. ఎన్నో మధుస్మృతులతో, జ్ఞాపకాలతో చదువు ముగిసిన తర్వాత కొత్త ప్రపంచంలోకి అడుగు పెడతారని, అప్పుడే తమ జీవితాన్ని మంచి లక్ష్యాలు నిర్దేశించుకోవాలన్నారు. విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించినప్పుడే తల్లిదండ్రులు సమాజం, విద్యా సంస్థలు సంతోషపడుతాయన్నారు. వైస్ ఛైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఎంత ఎత్తుకు ఎదిగినా జన్మనిచ్చిన తల్లిదండ్రులను, సమాజాన్ని, దేశాన్ని మరచిపోకూడదన్నారు. ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ఎంవి నారాయణ మాట్లాడుతూ కృషి, పట్టుదల, క్రమశిక్షణతో ఎంత పెద్ద లక్ష్యమైనా సాధించవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో సిఎస్ఇ హెచ్ఒడి ఎం.సుబ్బారావు తదితర అధ్యాపకులు పాల్గొన్నారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థులు ఉర్రూతలు ఊగారు. నృత్యాలతో మయమరచిపోయారు.

ఆకేపాడులో భూకుంభకోణంపై విచారణకు జాయింట్ కలెక్టర్ ఆదేశం

రాజంపేట అర్బన్, మార్చి 28 ప్రభాతవార్త

వార్త
వారు..భూకేటుగాళ్లు!
అర్హులా పొలిటికల్ వైనం
వందల ఎకరాలు
ఆక్రమించిన
రెవెన్యూ అధికారులు

రాజంపేట మండలం ఆకేపాడులో 300 ఎకరాల భూకుంభకోణంపై జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారియా విచారణకు ఆదేశించారు. 'వార్త' దినపత్రికలో సోమవారం వారు 'భూ కేటుగాళ్లు, మంగళవారం 'ఆకేపాడులో 300 ఎకరాల భూ కుంభకోణం' శీర్షికన వార్త కథనాలు ప్రచురితమైన విషయం తెలిసిందే. ఈ వార్త కథనాలపై జిల్లా కలెక్టర్ గిరీషా స్పందించారు. అక్రమంగా భూములు ఆన్‌లైన్ చేయడంపై చర్చించినట్లు తెలుస్తోంది. అనంతరం ఆకేపాడులో భూకుంభకోణాలపై నివేదిక తెప్పించాలని జాయింట్ కలెక్టర్‌ను ఆదేశించినట్లు తెలుస్తోంది. ఈ మేరకు జాయింట్ కలెక్టర్ మంగళవారం ఆకేపాడు భూకుంభకోణంపై నివేదిక పంపాలని రాజంపేట తహశిల్దారు ఎంవి సుబ్రమణ్యంరెడ్డిని ఆదేశించినట్లు తెలిసింది. అసైన్‌మెంట్ కమిటిలో కూడ లేకుండా వందలాది ఎకరాల భూములు ఆన్‌లైన్ ఎలా చేశారు? అలాగే వందల ఎకరాలు ఆక్రమిస్తున్నా ఏమి చేస్తున్నారనే అంశంపై నివేదిక కోరినట్లు సమాచారం.

శ్రీరామనవమి వేడుకలు జయప్రదం చేయాలి

–కోదండ రామస్వామి దేవాలయం అధ్యక్షులు పేర్ల జనార్ధన్‌రావు

బద్వేల్ అర్బన్, మార్చి 28 ప్రభాతవార్త

శ్రీరామనవమి పురస్కరించుకొని అమ్మవారి శాల వీధిలో వెలసిన శ్రీ కోదండరామస్వామి దేవాలయంలో ఈనెల 30వ తారీఖున ఆలయ అధ్యక్షులు పేర్ల జనార్దన రావు సెక్రెటరీ గుబ్బ వెంకటేశ్వర్లు ఉపాధ్యక్షులు తులసి సుబ్రహ్మణ్యం జాయింట్ సెక్రెటరీ బచ్చు నాగేశ్వరరావు కోశాధికారి కొండపల్లి సాయికుమార్ గౌరవాధ్యక్షులు కొండపల్లి చిన్న సుబ్బారావు సలహాదారులు నూకల రెడ్డయ్య ఆధ్వర్యంలో శ్రీరామనవమి వేడుకలను అంగరంగ వైభవంగా వేద పండితుల మంత్రల మధ్య దాతల సహకారంతో పలు రకాల కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు. కనివిని ఎరుగని రీతిలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం జరుగుతుందన్నారు. కావున పట్టణ పరిసర ప్రాంత ప్రజలందరూ శ్రీరామనవమి వేడుకలలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలన్నారు. భక్తాదులందరికి స్వామివారి ఉత్సవాల కరపత్రాలను మంగళవారం అనుమల శెట్టి సిద్దయ్య ద్వారా ప్రతి ఒక్కరికి చేరేలా అందజేశామని కమిటీ సభ్యులు తెలియజేశారు.కావున శ్రీరామ నవమి వేడుకలకు సహకరించిన పలువురు భక్తులకు ఉబయదారులకు ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఏ పండగ చేయాలన్న దాతల సహకారం ఎంతో అవసరమని దాతల సహకారం ఉంటే ఏ కార్యక్రమాలనైనా వైభవంగా జరుపుకోవచ్చని వారు పలువురు దాతల సేవలను అభినందించారు.

రాహుల్ ఉదంతంలో వైకాపా, టీడీపీ, జనసేనల మౌనం దురదృష్టకరం

వేంపల్లె, మార్చి 28, ప్రభాతవార్త :

అదానీ అవినీతి, అదానీ-మోదీ అనుబంధం, రాహుల్‌గాంధీకి శిక్ష, రాహుల్ గాంధీ అనర్హత అంశాలపై ఏపీలోని ప్రాంతీయ పార్టీలైన వైకాపా, టీడీపీ, జనసేన నాయకులు నిమ్మకు నీరెత్తినట్లు ఉలుకు పలుకు లేకుండా ఉండటం దురదృష్టకరమని కాంగ్రెస్ రాష్ట్ర మీడియా ఛైర్మన్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు.

రైతుల ఉసురులతోనే ప్రభుత్వం పతనం

ప్రాజెక్టు నీరన్నీ ఏటిపాలు : మాజీ ఎమ్మెల్యే రమేష్‌కుమార్‌రెడ్డి

గాలివీడు, మార్చి 28, ప్రభాతవార్త :

పూర్వపు లక్కిరెడ్డిపల్లి నియోజకవర్గ రైతుల వరప్రసాధిని అయిన వెలిగల్లు ప్రాజెక్టులో నీళ్లు ఉండి సాగు భూములకు అందని ఈ పరిస్థితుల్లో రైతుల ఉసురులతోని ప్రభుత్వం పతనం అవుతుందని మాజీ ఎమ్మెల్యే రాయచోటి టిడిపి ఇన్‌ఛార్జ్ రమేష్ కుమార్ రెడ్డి ఎద్దేవా చేశారు. మంగళవారం కొర్లకుంట తలముడిపి గ్రామపంచాయతీలలో ఇదేమి కర్మ రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు ప్రథమంగా రెండు గ్రామాల గ్రామ దేవత అయిన మహంకాళి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించినారు. అనంతరం ఆయన రెండు పంచాయతీలలోని అన్ని పల్లెల్లో పర్యటించి ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజల దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివంగత మాజీ మంత్రి రాజగోపాల్ రెడ్డి చిరకాల వాంఛ అయిన వెలిగాళ్లుప్రాజెక్టు పూర్తి అయి నిండుకుండల నీళ్లు ఉన్న కాలువలల్లో పూడిక కూడా తీయలేని పరిస్థితుల్లో ప్రభుత్వం ఉండడంతో నీళ్లన్నీఏటి పాలు అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో టిడిపి ప్రభుత్వ హయాంలో వెలిగల్లు ప్రాజెక్టులో కొద్దిపాటి నీళ్ళు ఉన్న కుడి ఎడమ కాలువలకు నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవడం జరిగిందన్నా రు. గత నాలుగు సంవత్సరాలుగా ఈ ప్రభుత్వం కాలువల్లోని కంపచెట్లను సైతం తొలగించలేకపోవడంతో కాలువలలో నీటిని వదిలే పరిస్థితి లేకపోవడం దారుణమ న్నారు.రైతులను పట్టించుకోని ప్రభుత్వానికి పుట్టగతులు ఉండవని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వెంకటనారాయణ రెడ్డి సర్పంచ్ మేనక మురళి రెడ్డి మాజీ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు లక్ష్మయ్య మాజీ సర్పం చులు నరసింహారెడ్డి మహమ్మద్ రియాజ్ చిన్నపరెడ్డి ప్రభాకర్ నాయుడు మాజీ నీటి సంఘం అధ్యక్షుడు రెడ్డప్ప రెడ్డి ఐ టిడిపి నాయకుడు మహేంద్ర రెడ్డి టిడిపి మండల నాయకులు ప్రభాకర్ రెడ్డి క్లస్టర్ ఇంచార్జ్ సత్య రెడ్డి మండల టిడిపి నాయకులు శివప్ప నాయుడు ఉప సర్పంచ్ పిచ్చయ్య కృష్ణాంజనేయులు జక్రియ భాష పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

రైల్వేకోడూరు రూరల్, మార్చి 28 ప్రభాతవార్త

రైల్వేకోడూరు పట్టణంలోని స్థానిక ముస్లేరు సమీపం నుండి రాజ్ కన్వెన్షన్ హాలు సమీపంలో ప్రమాదవశాత్తు రోడ్డు దాటుతూ అతివేగంగా కంకరమిషన్ లారీ ఢీకొనడంతో మండలంలోని చియ్యవరం హరిజనవాడకు చెందిన వడ్డి బాల(32) అనే యువకుడు మృతిచెందినట్లు స్థానిక పోలీసులు గుర్తించారు. ఈ సందర్భంగా నూతనంగా ఏర్పాటు చేసిన బేకరి వద్దకు వెళ్లి స్నేహితుడి పిలుపు మేరకు వెళుతున్న సందర్భంలో ప్రమాదవశాత్తు మోటారుబైకును తప్పించబోయి ఎదురుగా వస్తున్న సిమెంట్ కంకర మిషన్ అతివేగంగా ఢీకొనడంతో వడ్డి బాల అనే యువకుడు అక్కడికక్కడే మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు.స్థానిక పోలీసులు శవపరీక్ష నిమిత్తం రాజంపేటకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మృతుని సమాచారం తెలుసుకొన్న సందర్భంలో ఎమ్మెల్యే కొరముట్ల, ధ్వజారెడ్డి, సాయి,చియ్యవరం విష్ణు, మార్కెట్‌కమిటి ఛైర్మన్ సుబ్బరామరాజుతో పాటు ప్రముఖులు సంతాపాన్ని వ్యక్తం చేశారు.

డ్రైవర్ల సూచనల మేరకు మరమ్మతులు

పీలేరు, మార్చి 28 ప్రభాతవార్తః

ఆర్టీసీ బస్సులు డ్రైవర్ల సూచనలు మేరకు గ్యారేజీలో మరమ్మతులు చేయా లని అప్పుడే బస్సుల కండీషన్ మెరుగుపడుతుందని అన్నమయ్య జిల్లా పీడీటీ అధికారి పి.రాము అన్నారు. మంగళవారం ఆయన జిల్లా పీడీటీ అధికారిగా బాధ్యతలు తీసుకున్న తరువాత తొలిసారి పీలేరు డిపోను సందర్శించారు. ఈసందర్భంగా గ్యారేజీలో ఏర్పాటుచేసిన ఉద్యోగుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి డ్రైవరు డ్యూటీకి వెళ్లేటప్పుడు విధిగా బస్సు కండీషన్ సరిచూసుకోవా లని తెలిపారు. పీలేరు నుంచి కల్లూరు, దామలచెరువు, ఐరాల, కాణి పాకం, తవణంపల్లె, బంగారుపాళెం మీదుగా బెంగుళూరుకు కొత్త సర్వీసును నడిపేందుకు సర్వే చేయాలని డీఎంకు సూచించారు. ఈమార్గంలో 436 మంది సాఫ్టువేర్ ఉద్యోగులు బెంగుళూరులో పనిచేస్తున్నారని వారాంతంలో వీరు స్వగ్రా మానికి వచ్చేందుకు సౌకర్యంగా బస్సులు ఏర్పాటుచేస్తే ప్రజలకు సౌకర్యంతో పాటు సంస్థ ఆదాయం కూడా పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో డిపో మేనేజరు బండ్లకుమార్, గ్యారేజ్ ఎంఎఫ్ హరినాథరెడ్డి, ఎస్టీఐ సుధాకర్‌నాయక్ సిబ్బంది పాల్గొన్నారు.

పంచాయతీకి ర.26.15లక్షలు ఆదాయం

జమ్మలమడుగు, మార్చి 28, ప్రభాతవార్త:

జమ్మలమడుగు నగర పంచాయతీలో దినకూరగాయల మార్కెట్, కబేళ, బండ్లమెట్ట మరియు బస్టాండు గేటులను 2023-24 గడుత్తకు ఇచ్చేందుకు మంగళవారం గుత్త నిర్వహించడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ జి.వెంకట రామిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. గుత్తల ద్వారా పంచాయతీకి 26.15లక్షలు ఆదాయం వచ్చిందన్నారు.

విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ

నందలూరు, మార్చి 28 ప్రభాతవార్త

నందలూరు మండలంలోని నందలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కడపకు చెందిన వెన్నపూస నాగిరెడ్డి విద్యార్థులకు పరీక్ష సామగ్రిని ఉపాధ్యాయులు రౌఫ్‌బాషా, కర్నాటి రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యా యులు శివశంకర్‌రెడ్డి చేతులమీదుగా అందజేశారు. అనంతరం ప్రధానోపాధ్యా యులు మాట్లాడుతూ పదోతరగతి అనేది విద్యార్థుల తొలి అడుగు అని ఇందులో బాగా చదివి ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని అన్నారు. పరీక్ష సమయంలో విద్యార్థులు సమన్వయం పాటించి చదువు పైన ఏకాగ్రత పెట్టాలన్నారు. కార్యక్ర మంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు.

సాయిబాబా విద్యాసంస్థలో ఘనంగా కాన్వొకేషన్ డే వేడుకలు

– ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎంవీ రామచంద్రారెడ్డి

కడప, మార్చి 28, ప్రభాతవార్త:

విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధే ధ్యేయంగా అత్యున్నత ప్రమాణాలతో సాయిబాబా విద్యా సంస్థలను నడుపుతూ అత్యుత్తమ ఫలితాలను సాధిస్తున్నామని పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ సాయిబాబా విద్యా సంస్థ